# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 05-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 18 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## వనతారాలో పర్యటన...

తరిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ కలల ప్రతిరూపం... వనతారా కృత్రిమ అభయారణ్యం. ఇక్కడ రకరకాల జంతు జాతులు, పక్షి జాతులు మనుగడ సాగిస్తున్నాయి. ముఖ్యంగా, గాయపడిన, వ్యాధుల బారిన పడిన జంతువులకు, పక్షులకు చికిత్స అందిస్తూ, వాటిని జాగ్రత్తగా కాపాడుతుంటారు. గుజరాత్ లోని జామ్ నగర్ వద్ద ఉన్న 3 వేల ఎకరాల స్థలంలో సృష్టించారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు కూడా నష్టాల్లో ముగిశాయి. ఐటీ షేర్లలో అమ్మకాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 96 పాయింట్లు నష్టపోయి 72,989కి పడిపోయింది. నిఫ్టీ 36 పాయింట్లు కోల్పోయి 22,082 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:



## రూ.1,468.94 కోట్ల
# బకాయిలు చెల్లించండి..

- సీఎంఆర్ డెలివరి సమయం పొడిగించండి
- కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ రెడ్డి వినతి

**కస్టమ్ మిల్లింగ్ రైస్ గడువును 4 నెలలకు పొడిగించండి**

**- ఎఫ్‌సీఐ) 2014-15 ఖరీఫ్ కాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు బకాయిలు పెడ్డింగ్ లోనే**

న్యూఢీల్లీ,మార్చి4,(నిజం చెపుతాం) కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై స్పందించారు. రూ. 1,891 కోట్ల బకాయిలు చెల్లించండి అని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి సమయం పొడిగించండి అని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్ నెలలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకొని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. భారత ఆహార సంస్థకు (ఎఫ్‌సీఐ) 2014–15 ఖరీఫ్ కాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు బకాయి పెట్టిన రూ.1,468.94 కోట్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం కలిశారు. నాడు అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని కేంద్ర మంత్రి దృష్టికి వారు తీసుకెళ్లారు. బకాయిలు పెట్టి పదేళ్లయినందున వెంటనే విడుదల చేయాలని కేంద్రమంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు..కస్టమ్ మిల్లింగ్ రైస్ గడువును 4 నెలలకు పొడిగించండిప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్ నెలలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకొని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2021 జూన్ నుంచి 2022 ఏప్రిల్ వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఎ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) గడువును నెల నెల రోజులు కాకుండా కనీసం నాలుగు నెలలు పొడిగించాలని, అప్పుడే సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని కేంద్ర మంత్రి జోషికి విన్నవించారు.

## ఎమ్మెల్యే ఫిరాయింపు కేసు..
# తెలంగాణ ప్రభుత్వానికి, ఈసీకి సుప్రీం నోటీసులు




న్యూఢీల్లీ,మార్చి4,(నిజం చెపుతాం) కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హతపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేశారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టి... తెలంగాణ ప్రభుత్వం, ఇతర ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం, స్పీకర్ కార్యాలయం, తెలంగాణ శాసనసభ కార్యదర్శి, భారత ఎన్నికల సంఘం, ఫిరాయించిన శాసనసభ్యుల నుండి స్పందనలు కోరింది. ఇందుకు సంబంధించిన తదుపరి విచారణను మార్చి 25వ తేదీకి వాయిదా వేసింది.ఇక, ఈ పిటిషన్లపై ఫిబ్రవరి 10న జరిగిన గత విచారణలో... ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడానికి ఎంత సమయం పడుతుందో తెలుపాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గి, శేఖర్ నాఫ్డేలను సుప్రీం కోర్టు అడిగింది.

## ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లోకి
# దూసుకెళ్లిన భారత్...

**- 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌట్**

- మరోసారి మెరిసిన కోహ్లీ

**- టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆసీస్ - 48.1 ఓవర్లలో 6 వికెట్లకు టార్గెట్ ఛేదించిన టీమిండియా - రాణించిన శ్రేయస్ అయ్యర్, అక్షర్, రాహుల్, పాండ్యా**

మార్చి4,(నిజం చెపుతాం) ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఫైనల్లోకి దూసుకెళ్లింది. ఇవాళ దుబాయ్ లో జరిగిన సెమీఫైనల్ సమరంలో టీమిండియా 4 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను మట్టికరిపించింది. వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో ఎదురైన పరాభవానికి నేటి మ్యాచ్ తో ప్రతీకారం తీర్చుకున్నట్టయింది. నేటి మ్యాచ్ లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌట్ అయింది. లక్ష్యఛేదనలో టీమిండియా 48 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. బ్యాటింగ్ కింగ్ విరాట్ కోహ్లీ మరోసారి వాల్యూబుల్ ఇన్నింగ్స్ తో అలరించాడు. కోహ్లీ 98 బంతుల్లో 5 ఫోర్లతో 84 పరుగులు చేశాడు.



## నేటి నుండి ఇంటర్ పరీక్షలు

- 5నిమిషాలు అలస్యమైన అనుమతి -ఇంటర్ బోర్డ్

- ప్రతి ప్రశ్నపత్రానికి యూనిక్ సీరియల్ నంబర్
- హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్
- అన్నిచోట్లా సీసీ కెమెరాలు



హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి జరిగే ఇంటర్ వార్షిక పరీక్షలకుఅత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్లు ఆ బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య వెల్లడించారు. ప్రతీ పరీక్ష కేంద్రాన్ని సీసీ కెమెరాల పర్యవేక్షణలోకి తెచ్చామన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను గరిష్టంగా ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతిస్తామని చెప్పారు. ఈసారి ప్రతీ ప్రశ్నపత్రానికి యూనిక్ సీరియల్ నంబర్ ఇచ్చామని, పేపర్ ఎవరిదో తేలికగా కనిపెట్టొచ్చన్నారు. హైదరాబాద్ లోని ఇంటర్ బోర్డునుంచి పర్యవేక్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,532 పరీక్ష కేంద్రాలను సీసీ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ వ్యవస్థకు అనుసంధానించామని తెలిపారు. ప్రతీ పరీక్ష కేంద్రంలోనూ సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే ప్రశ్నపత్రాలను తెరిచి, పరీక్ష అయ్యాక సీల్ చేస్తామని చెప్పారు. ప్రధమ, ద్వితీయ సంవత్సరానికి కలిపి మొత్తం 9,96,971 మంది ఇంటర్ పరీక్షలు రాయబోతున్నట్టు పేర్కొన్నారు.

## రాబోయేది బీజేపీ కాలమే..

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించి చరిత్ర సృష్టించారు
- బీజేపీ చేసిన పోరాటాన్ని ఉపాధ్యాయులు గుర్తించారు
- ఈ విజయాన్ని ప్రధాని మోదీ, ఉపాధ్యాయులకి అంకితం
- కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్, మార్చి4,(నిజం చెపుతాం): తెలంగాణలో బీజేపీని ప్రజలు ఆదరిస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించి చరిత్ర సృష్టించారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీపై నమ్మకానికి ఇది నిదర్శనం అంటూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. తెలంగాణలోని కరీంనగర్–మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్ నుంచి బీజేపీ బలపరిచిన అభ్యర్థి మల్క కొమురయ్య జయకేతనం ఎగురవేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. 'తెలంగాణలో 317 జీవోకు వ్యతిరేకంగా బీజేపీ చేసిన పోరాటాన్ని ఉపాధ్యాయులు గుర్తించారు.ఉపాధ్యాయులందరికీ వందనం. ఈ విజయాన్ని ప్రధాని మోదీ, ఉపాధ్యాయులకి అంకితం చేస్తున్నాం. బీజేపీని విమర్శించిన వారికి ఇదొక గుణపాఠం.

## ఎస్ఎల్బీసీ టన్నెల్ సహాయక చర్యల్లో కీలక పరిణామం...

- గత నెల 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం
- 8 మంది గల్లంతు-11 రోజులుగా కొనసాగుతున్న సహాయక చర్యలు
- తాజాగా కన్వేయర్ బెల్టును పునరుద్ధరించిన సిబ్బంది
- కన్వేయర్ బెల్టు సాయంతో బురద బయటికి తరలిస్తున్న సహాయక బృందాలు



మార్చి4,(నిజం చెపుతాం) గత నెల 22న నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్బీసీ టన్నెల్ పైకప్పు కూలిన ఘటనలో 8 మంది గల్లంతయ్యారు. వారి కోసం గత 11 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. టన్నెల్ లో కొన్ని అడుగుల మేర బురద పేరుకుని ఉండడంతో సహాయక బృందాలు ముందుకు వెళ్లలేకపోతున్నాయి. ఈ నేపథ్యంలో, నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. టన్నెల్ వద్ద కన్వేయర్ బెల్ట్ అందుబాటులోకి వచ్చింది.

# ప్రక్షాళన మొదలు..

**రాష్ట్ర వ్యవహారాల ఇనోర్జి మీనాక్షి నటరాజన్**

**- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన మెదక్ లోకసభ నియోజకవర్గ సమీక్ష - పార్టీ అంతర్గత విషయాలు బయటకు మాట్లాడితే వేటు తప్పదు - పార్టీ కోసం పనిచేసిన వారి వివరాలు స్వయంగా తెప్పించుకుంటాం- ఇంచార్జ్ వల్లే సమస్యలు వస్తే.. పదవి నుంచి తొలగిస్తా**



హైదరాబాద్,మార్చి4,(నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇనోర్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. ఆమె నేటి నుంచి రాష్ట్రంలో పార్టీ పనితీరుపై పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా చేపట్టారు. గాంధీ భవన్లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన మెదక్ లోకసభ నియోజకవర్గ సమీక్ష నిర్వహించారు. పార్టీ అంతర్గత విషయాలు బయటకు మాట్లాడితే వేటు తప్పదంటూ మీనాక్షి నటరాజన్ హెచ్చరించారు. పార్టీ కోసం పనిచేసిన వారి వివరాలు తానే స్వయంగా తెప్పించుకుంటున్నానని చెప్పిన మీనాక్షి.. నియోజకవర్గ ఇంచార్జు బాధ్యతతో పనిచేయాలన్నారు. ఇంచార్జ్ వల్లే సమస్యలు వస్తే.. పదవి నుంచి తొలగిస్తామంటూ ఆమె ఖరాఖండిగా చెప్పేశారు. పటాన్ చెరువులో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తమను ఇబ్బంది పెడుతున్నారన్న కాట శ్రీనివాస్ గాడ్ సమస్య పరిష్కారం కోసం కమిటీ వేసినా. ఇప్పటి వరకు రిపోర్ట్ ఇవ్వలేదంటూ ఫిర్యాదు చేశారు. వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించాలంటూ ఇంచార్జ్ని కాట కోరారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు

## -మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



చౌటుప్పల్,మార్చి 4(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే మునుగోడు నియోజకవర్గ విద్యార్థిని,విద్యార్థులకు మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆల్ ది బెస్ట్ తెలిపారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని,మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.మీ మంచి భవిష్యత్తుకి ఇది పునాది లాంటిదని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు బాగా రాయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మీ తల్లితండ్రులకు,అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు.

# శ్రీపాల్ రెడ్డి గెలుపు పట్ల హర్షం



డిండి, మార్చి 4, (నిజాం చెపుతాం) వరంగల్, ఖమ్మం, నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీగా పిఆర్టియు సంఘం బలపరిచిన పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం పట్ల డిండి పిఆర్టియు టీఎస్ మండల శాఖ హర్షం వెలిబుచ్చింది. మండలంలో పి ఆర్ టి యు సభ్యులు ఆనందం పంచుకుంటూ, మిఠాయి పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో మండల, అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గొడుగు శ్రీనివాస్, పి శేఖర్, అసోసియేట్ అధ్యక్షులు ఎం శేఖర్ రెడ్డి, కార్యదర్శి హర్యానాయక్, మహిళా కార్యదర్శి కే వరలక్ష్మి, అదేవిధంగా మండలంలోని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కరుణారెడ్డి, గోపియ నాయక్, పాపిరెడ్డి, మంజులతారెడ్డి నరసింహారావు , పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు దాస శ్రీను, వెంకటరెడ్డి ,నరసింహ నాయక్, కమ్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి 38వ బ్రహ్మోత్సవాలు






డిండి(గుండ్లపల్లి) మార్చి4, నిజం న్యూస్) డిండి మండల పరిధిలోని దాసరి నెమలిపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 38వ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన బి ఆర్. ఎస్, పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజి శాసన సభ్యులు రామావత్ రవీంద్ర కుమార్.మంగళవారం డిండి మండలం దాసరి నెమలిపూర్ గ్రామంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి. దైవచింతన తో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని, ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యు లు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్రావు, పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు, మాజీ కోఆప్షన్ సభ్యులు జాంగిర్, మాజీ సర్పంచ్ రామచంద్రం, గంగిడి నరేందర్ రెడ్డి,కొండల్ రెడ్డి, పసునూరి వెంకటయ్య, బొడ్డుపల్లి కృష్ణ, రామోజీ నరేష్, గండూరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

డిండి, మార్చి 4, (నిజం న్యూస్).మార్చి 5 నుండి ప్రారంభం కాబోతున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు డిండి మండల కేంద్రంలోని దొంతినేని నరసింహారావు ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు డిండి ఆదర్శ కళాశాలలో ఇంటర్ పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేసినారు. పరీక్షల పకడ్బందీ నిర్వాహనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్ష కేంద్రాల చీఫ్ పర్యవేక్షకులు జె.పాండురంగయ్య, డి.నారాయణ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జనరల్ విద్యార్థులతో పాటు ఒకేషనల్ విద్యార్థులు 273 మంది, అదేవిధంగా ఆదర్శ కళాశాల కేంద్రంలో 130 మంది జనరల్ విద్యార్థులు ఇంటర్ మొదటి రెండవ సంవత్సర పరీక్షలు రాయబోతున్నట్లు వారు తెలిపారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేల



మార్చి 4 నకిరేకల్ ( నిజం చెప్తాం ) నకిరేకల్ పట్నంలోని నాగరాజు ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన వేడుకను మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు పలువురు విద్యార్థిని విద్యార్థులు ప్రముఖ ఉపాధ్యాయుల వేషాధారణలో విశేషంగా ఆకట్టుకున్నారు విద్యార్థులే ఉపాధ్యాయులై బోధించిన తీరు తోటి విద్యార్థులను ఆకట్టుకుంది అనంతరం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నాగరాజు మరియు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు

# యువత సామాజిక స్పృహ పెంపొందించుకోవాలి

- యువత ను సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం చేస్తాం
- రాజకీయాల్లో ఉండే ప్రతిఒక్కరు బాధ్యత గా సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలి
- నియోజకవర్గ వ్యాప్తంగా సామాజిక సేవ చేసే యువకులతో టీం లు ఏర్పాటు చేయాలి
- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ



మునుగోడు మార్చి 04 (నిజం న్యూస్): ఒక వైపు రాజకీయాలు, మరో వైపు సామాజిక కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .తన మాతృ మూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు... ఇప్పటికే మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయం లో మూడు విడతలు ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి 453 మంది కి ఉచిత కంటి ఆపరేషన్ లు చేయించారు...ఈ నెల 9 ఆదివారం రోజున నాంపల్లి మండల కేంద్రంలో నాలుగవ విడత ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు... ఈ సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరం లో స్థానిక నాయకులను, యువత ను భాగస్వామ్యం చేసేలా హైదరాబాద్ లోని తన నివాసంలో నాంపల్లి నాయకులతో సమావేశం నిర్వహించారు రాజకీయాలలో ఉండే ప్రతిఒక్కరు సామాజిక సేవ అలవరుచుకోవాలని సూచించారు.. ముఖ్యంగా యువత ను సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలనీ అన్నారు.. తద్వారా రాబోయే తరాన్ని సామాజిక బాధ్యత గల మనుషులుగా తయారుచేయవచ్చనితెలిపారు...నియోజకవర్గ వ్యాప్తంగా సామాజిక సేవ చేయాలనే ఆసక్తి ఉన్న యువకులతో టీం లు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు... యువకులను సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం వల్ల వారిలో వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని , ఇది సమాజానికి చాలా మేలు చేస్తుందన్నారు...

# ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రత్యార్థులపై మల్క కొమరయ్య గెలుపొందారు

- మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుపొందడం చాలా సంతోషంగా ఉంది
- భువనగిరి పట్టణ బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 04(నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి మల్కా కొమురయ్య గెలుపొందిన సందర్భంగా స్థానిక వినాయక చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచడం జరిగింది.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ... కరీంనగర్,నిజాంబాద్,అదిలాబాద్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రత్యార్థులపై మల్క కొమరయ్య మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుపొందడం చాలా సంతోషకరమని ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని ఈ గెలుపు రాబోయే స్థానిక ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఉత్సాహాన్ని ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మెల్సీ ఎన్నికల అసెంబ్లీ కన్వీనర్ చందా మహేందర్ గుప్తా,పట్నం శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ నరాల శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ కోళ్ల బిక్షపతి,కాదూరి అచ్చయ్య,వైజయంతి,పట్నం కపిల్,జనగాం నరసింహాచారి, ఎండీ.మహమూద్,ఎంగిలి లక్ష్మణ్,యటా వెంకట్,ఎదగని సంతోష్,ఉడుత భాస్కర్, రత్నపుర శ్రీశైలం,రాళ్లబండి కృష్ణాచారి,మట్ట వేణుగోపాల్,నాగేల్లి శ్రీనివాస్,గౌతి రాజేష్, కొల్లోజు సతీష్,తాడూరి బాల శంకర్,కానుకుంట్ల రమేష్,ఉషా కిరణ్, కొలిచెలిమా మల్లికార్జున్,రావుల సంతోష్,తిరుమలేష్,అశోక్,తుమ్మల నాగేష్,నరాల రమేష్,వాస నర్సింగ్, బోడ స్వామి,బుగ్గ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దేదీప్య ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరి పాలన దినోత్సవ వేడుకలు

- స్వయంగా విద్యార్థులే ప్రభుత్వ ఉద్యోగులైన వేల,
- స్వపరి పాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు
- కరస్పాండెంట్ టి.శేషగిరి రావు







యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 04(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ పరిధిలోని స్థానిక దేదీప్య ఉన్నత పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవ వేడుకలను విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ స్వాపరి పాలన దినోత్సవం సంధర్భంగా ప్రత్యేక విద్యార్థులుప్రిన్సిపాల్ గా ఈరం తబుస్సుం,వైస్ ప్రిన్సిపాల్ గా అఖిల,డాక్టర్ గా యం.ఏ.రయ్యాన్, ఎం.ఈ.ఓగా బాల మల్లేష్,డిఈఓగా వైశాలి, అడిషనల్ కలెక్టర్ గా వైష్ణవి,కలెక్టర్ గా ముస్కాన్,విద్యాశాఖ మంత్రిగా వాణిశ్రీ ప్రభుత్వా అధికారులుగా పాత్రలు పోషించారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ టి.శేషగిరి రావు మాట్లాడుతూ...నేటి విద్యార్థులే రేపటి నాయకులని,స్వయం ప్రభుత్వం అనేది విద్యార్థులకు వారి పాఠశాల కళాశాల జీవితంలో క్రియా శీలకంగా పాల్గొనడానికి మరియు తమ నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి గొప్ప అవకాశం లాంటిదని ఆయన అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను అలవర్చటమే కాకుండా, సమాజ సేవలో వారి బాధ్యతను అర్థం చేసుకునేలా చేస్తాయి" అని పేర్కొన్నారు. పాఠశాల డైరెక్టర్ రంగా రావు మాట్లాడుతూ..."విద్యార్థులు భవిష్యత్తులో సమాజాన్ని నడిపించే నాయకులుగా ఎదగాలంటే,చిన్న వయస్సులోనే వారి సామర్థ్యాలను మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉంది. ఈ సెల్ఫ్ గవర్నమెంట్ డే ద్వారా విద్యార్థులు నిబద్ధత, క్రమ శిక్షణ,సమర్థత వంటి విలువలను అభ్యసిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అందరి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

# మాథ్స్ అండ్ సైన్స్ ఒలింపెయిడ్ లో న్యూ విజన్ విద్యార్థుల ప్రభంజనం



నకిరేకల్ మార్చ్ 4( నిజం చెప్తాం ) సిబిఎల్ చుక్కాలక్ష్మీబాయమ్మ స్టేట్ లెవెల్ మ్యాచ్ అండ్ సైన్స్ ఒలంపియాడ్ తమ స్కూలు విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించాలని స్థానిక న్యూ విజన్ పాఠశాల ప్రిన్సిపల్ బి అశోక్ కుమార్ తెలియజేశారు పదవ తరగతి విభాగంలో ఆ దూరి శ్రీనిధి స్టేట్ రెండవ ర్యాంకు ఏడవ తరగతి విభాగంలో చందా చంద్రశ్రీ నందన్ స్టేట్ మూడవ ర్యాంకు ఆరవ తరగతి విభాగంలో కంచరకుంట్ల సంప్రీతి స్టేట్ నాలుగో ర్యాంకు 8వ తరగతి విభాగంలో బానోత్ మోహన్ స్టేట్ ఐదవ ర్యాంకు నాలుగవ తరగతి విభాగంలో టీ నక్షత్ర స్టేట్ ఆర్ఓ ర్యాంకు మరియు 9వ తరగతి విభాగంలో ఏరుకొండ కృత్వి క స్టేట్ ఏడవ ర్యాంకు సాధించారని పోటీ పరీక్షల ఇంచార్జ్ కె రంజిత్ రెడ్డి తెలియచేశారు ఈ ర్యాంకర్లను ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలోని ప్రొఫెసర్ జి రామ్ రెడ్డి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ లో %జూదీ%అవార్డు కౌన్సిల్ వారిచే నగదు బహుమతి మరియు షీల్డ్ లు సర్టిఫికెట్లతో విద్యార్థులకు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ బి అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలలో జరిగే %××ు% తరగతులు మరియు కాంపిటేటివ్ పరీక్షలపై నిత్యం జరిగే తరగతుల వల్లే ఇది సాధ్యమైందని ఇది మాకు చాలా గర్వకారనంగా ఉందని తెలియజేశారు

# ఆర్థిక సాయం అందించిన బత్తుల సాయి ప్రసన్న కుమార్ రెడ్డి



మాడుగుల పల్లి మండలం మార్చి 4 (నిజం చెప్తా) మాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అనారోగ్య కారణాలతో మరణించడం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి తనయుడు సాయి ప్రసన్న కుమార్ రెడ్డి దాసరి నాగయ్య కుటుంబానికి 52 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తోట సత్తిరెడ్డి ప్రధాన కార్యదర్శి కునుకుంట్ల సైదులు యాదవ్ లండన్ ఉపాధ్యక్షులు తీగల సతీష్ కోశాధికారి మండల గిరి అంబేద్కర్ మాజీ ఎంపిటిసి కళింగారెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా పేరాబత్తుల విజయం



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 4: ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలలో తెలుగుదేశం పార్టీఅభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ భారీ మెజారిటీతో గెలుపొందారు. తన సమీప అభ్యర్థి,పిడీఎఫ్ బలపరిచిన దిడ్ల రాఘవులుపై 77,461 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. రాజశేఖర్ కు 1,24,702 ఓట్లు రాగా రాఘవులు 47,241 ఓట్లు సాధించారు. 28 టేబుళ్ళ 8వ రౌండు



నాటికి 2,18,997 ఓట్లు లెక్కింపు పూర్తి అయ్యే సమయానికిచెల్లుబాటు అయిన ఓట్లు 1,99,208చెల్లని ఓట్లు. 19,789( తెలుగుదేశం పార్టీ )అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం 1,24,702(పిడిఎఫ్ ) అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు 47,241 (ఇండిపెండెంట్ అభ్యర్థి) జి. వి.సుందర్ 16,183 ప్రధాన అభ్యర్థులు పేరాబత్తుల రాజశేఖరం దిడ్ల వీరరాఘవులు మధ్య 77,461 ఓట్ల వ్యత్యాసం.ఓట్ల లెక్కింపు కార్యక్రమం పూర్తి అయ్యిందని ఎన్నికల అధికారి తెలిపారు.

# ఆలపాటి గెలుపు అభివృద్ధికి ఓటు

మచిలీపట్నం,మార్చి 4,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో

పట్ట భద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపొందటం పట్ల కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.విద్యావంతులైన పట్టభద్రుల ఎంతో వివేకంతో తమ అమూల్యమైన ఓటును వేసి ఆలపాటిని గెలిపించారని అభినందించారు.కూటమి గెలిచిన తరువాత రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివేకంతో ఆలోచించి గెలిపించారని ప్రశంసించారు.పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు కు మద్దతుగా వైసిపి,కాంగ్రెస్,కమ్యూనిస్టు పార్టీలు ప్రచారం చేశాయని,పైగా కూటమి అభ్యర్థిపై లేనిపోని నిందలు వేసారని విమర్శించారు.అసత్య ప్రచారాలతో విషం కక్కారని మండి పడ్డారు.ప్రజలకు వాస్తవాలు ఏమిటో తెలుసునని అందుకే ఆలపాటి భారీ మెజార్టీ కట్ట బెట్టారని అభినందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొర్రెపాటి గోపీచంద్,పి.వి.ఫణి కుమార్,గంజాల రవి,కొనకళ్ళ భానుప్రసాద్,జీనసేనా పార్టీ నాయకులు గెడ్డం రాజు,బిజెపి నాయకులు ధూళిపాళ్ల శ్రీరామ చంద్ర మూర్తి,సూరిసెట్టి హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ఇది పట్టభద్రుల విజయం

**-ఎంపీ సానా సతీష్ బాబు**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 4 :శాసనమండలి ఎన్నికలలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించడం పట్ల రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో నిరుద్యోగం పెరిగిపోయిన నేపథ్యంలోనే పట్టభద్రులంతా సమిష్టిగా కూటమి అభ్యర్థిని గెలిపించుకున్నారని పేర్కొన్నారు. కూటమిపాలనపై విద్యావంతుల్లో నెలకొన్న సానుకూల దృక్పథానికి ఇది నిదర్శనమని, ఈ విజయం పట్టభద్రులకు అంకితమని అన్నారు. శాసనమండలి తిరిగి ఏర్పడిన తర్వాత ఈ నియోజకవర్గం నుంచి టీడీపీ బలపరిచిన అభ్యర్థి గెలుపొందడం ఇదే తొలిసారి అని వివరించారు. అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు ఎంపీ సానా సతీష్ బాబు అభినందనలు చెబుతూ పట్టభద్రులకు, కూటమి నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు

# కేశవరం రైల్వే రోడ్డు ఓవర్ బ్రిడ్జి కోసం స్థల సేకరణ కు గెజిట్ నోటిఫికేషన్ జారీ



తూర్పుగోదావరి జిల్లా మార్చి 4 నిజం చెప్తా న్యూస్ అనపర్తి రైల్వే రోడ్డు ఓవర్ బ్రిడ్జి కోసం స్థల సేకరణకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. అనపర్తి బిక్కవోలు స్టేషన్ల మధ్య లక్ష్మీ నరసాపురం దగ్గర మరో రోడ్డు ఓవర్ బ్రిడ్జి కోసం కూడా స్థల సేకరణ విజిట్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. ముఖ్యంగా ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగితే అనపర్తి మండపేట రామచంద్రపురం నుండి రాజమండ్రి వెళ్లే వరకు ఈ బ్రిడ్జి అత్యవసరము. ఎన్నో ఏళ్లగా ప్రజలు పడుతున్న కష్టాలకు బ్రిడ్జి నిర్మాణంతో ఉపశమనం దొరుకుతుంది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజేతలకు అభినందనలు తెలిపిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(ఏలూరు జిల్లా): ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం, ఉమ్మడి కృష్ణ – గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించడం పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీలుగా విజయం సాధించి చట్టసభలో అడుగుపెడుతున్న పేరాభత్తుల రాజశేఖరం, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లకు ఎంపీ మహేష్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి మద్దతుగా నిలిచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మద్దతుగా నిలిచిన విద్యావంతులు



ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మరోసారి పట్టం కట్టారని ఎంపీ మహేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 8 నెలల్లోనే చేపట్టిన అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటుందనడానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడమే నిదర్శనమని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీలుగా అఖండ విజయం సాధించిన పేరాబత్తుల రాజశేఖరం, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తారని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి తీవ్రంగా శ్రమించిన కూటమి నాయకులు, కార్యకర్తలకు ఎంపీ మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపి లో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులు ఫిక్స్..

**- చంద్రబాబుకు కీలక సూచనలు చేసిన పవన్...**

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(అమరావతి):ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలసిన జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గంట సేపు ఆంధ్రప్రదేశ్ లోని ఎమ్మెల్యే ఎంఎల్సి స్థానాలకు అభ్యర్థుల విషయంలో చంద్రబాబు నాయుడుకు కీలక సూచనలు చేసినట్లు తెలియ వచ్చింది. జనసేనకు ఒక ఎమ్మెల్సీ పదవి ఖాయం అని తేలిపోయిన నేపథ్యంలో, మెగా బ్రదర్ నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం అనివార్యంగా తెలుస్తోంది. కొద్ది నెలల కిందట నాగబాబును ఏపీ క్యాబినెట్లోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అయితే నాగబాబు ఏ సభల్లోనూ సభ్యుడు కాదు. అందుకే ఎమ్మెల్సీగా చేసి తరువాత మంత్రివర్గంలోకి తీసుకోవాలని, అందుకే జనసేనకు ఒక ఎమ్మెల్సీ స్థానం ఇస్తే మాత్రం అది నాగబాబుకు మాత్రమే. అయితే జనసేనకు మరో ఎమ్మెల్సీ స్థానం ఇచ్చే అవకాశం ఉన్నట్లు కూడా ప్రచారం నడుస్తోంది.

**- బిజెపిలో ఆయనకు చాన్స్...**

మరోవైపు భారతీయ జనతా పార్టీ (బిజెపి) సైతం ఒక పదవి కోరుతోంది. ఆ పార్టీ నుంచి ఉత్తరాంధ్రకు చెందిన పివిఎన్ మాధవ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఇంకోవైపు విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు సోము వీర్రాజు లాంటి నేతలు ఎమ్మెల్సీ పదవిని కోరుతున్నారు. కానీ టిడిపి తో సమన్వయం చేసుకునే వారికి అవకాశం కల్పించనున్నారు. అప్పట్లో సోము వీర్రాజు టిడిపి తో పొత్తును వ్యతిరేకించారు. అందుకే ఆయనకు అవకాశం ఉండదని తెలుస్తోంది. ఇప్పటికే పట్టభద్రుల ఎమ్మెల్సీగా పనిచేసిన అనుభవం ఉన్న పివిఎన్ మాధవ్ వైపు చంద్రబాబు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం నడుస్తోంది.

**- టిడిపిలో ఆశావహులు..**

ఇంకోవైపు తెలుగుదేశం పార్టీ( టీడీపీ) లో ఆశావహులు అధికంగా ఉన్నారు. పొత్తులో భాగంగా సీట్లు త్యాగం చేసిన వారు ఉన్నారు. అటువంటి వారిలో పిఠాపురం వర్మ, దేవినేని ఉమా వంటి నేతలు ఉన్నారు. పవన్ గెలుపు కోసం వర్మ పనిచేశారు. కానీ ఇటీవల పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. అది ఆయనకు మైనస్ గా మారింది. మరోవైపు వంగవీటి రాధాకృష్ణ పేరు ప్రముఖంగా



వినిపిస్తోంది. ఇంకోవైపు బీద రవిచంద్ర యాదవ్, పైలా ప్రసాద్ సైతం ఎమ్మెల్సీ పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దాదాపు గంట పాటు సమావేశం అయిన ఆ ఇద్దరు నేతలు ఎమ్మెల్సీ పదవుల విషయంలో ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది.

# వరల్డ్ ఒబెసిటీ డే సందర్భముగా అవగాహనా కార్యక్రమం

**- నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ వైద్యనిపుణులు.**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 4:-ఊబకాయం ఒక మహమ్మారి అని , దాని కారణాలు మరియు నివారణ వ్యూహాల గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం మార్చి 4న ప్రపంచ స్థూలకాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. రోజు రోజుకీ పెరుగుతున్న ఊబకాయులు ఆహారంలో మార్పులు, శారీరక శ్రమ తగ్గడం కారణం అని ప్రముఖ వైద్య నిపుణులు డా వసంత కుమార్ గారు తెలిపారు. శారీరక శ్రమ తగ్గడం, జన్యుపరంగా హార్మోన్స్ ప్రభావం వల్ల చిన్న వయసులోనే చాలా మంది ఊబకాయంతో బాధపడుతున్నారు. ఇది అనేక తీవ్రమైన వ్యాధులకు కారణమవుతుంది. ఊబకాయం కారణంగా దాదాపు ప్రతి అవయవం ప్రభావితమవుతోంది. ఒక వ్యక్తి యొక్క ఆయుర్దాయం కూడా చాలా సంవత్సరాలు తగ్గుతుంది.పొత్తికడుపులో పేరుకుపోయిన కొవ్వు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే ఇన్సులిన్ సామర్థ్యానికి ఆటంకం కలిగిస్తుంది. దీని వలన మధుమేహం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఊబకాయం ఉన్న పెద్దలకు టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఆరోగ్యకరమైన పరిమాణంలో ఉన్నవారి కంటే 7 రెట్లు ఎక్కువ. డయాబెటిస్‌ను సరిగ్గా నియంత్రించబడకపోతే, అది నరాలు, మూత్రపిండాలు, కళ్ళు, గుండెను దెబ్బతీస్తుంది. ఊబకాయం ఉన్నవారిలో ఆకస్మిక కార్డియాక్ డెత్ ప్రమాదం మూడు రెట్లు ఎక్కువ అని అన్నారు. డా వంశి కృష్ణ మాట్లాడుతూ పండ్లు, కూరగాయలు, ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు ప్రోటీన్లతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకోవడం.బంగాళాదుంపలు, స్వీట్లు, ఎర్ర మాంసం మరియు ప్రాసెస్ చేసిన మాంసం వంటి అనారోగ్యకరమైన ఆహారాలను పరిమితం చేయడం.అనారోగ్యకరమైన పానీయాలు (చక్కెర పానీయాలు మరియు సోడాలు మొదలైనవి) పరిమితం చేయడం.స్క్రీన్ సమయం మరియు ఇతర "కూర్చునే సమయాన్ని" పరిమితం చేయడం ద్వారా నిశ్చల జీవనశైలి, శారీరక శ్రమను నివారించడం ద్వారా సాధ్యమయినంత వరకు ఊబకాయ




సమస్యలను నివారించవచ్చు అని తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమంలో డా వసంత కుమార్ మరియు డా వంశి కృష్ణ తో మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ సెంటర్ హెడ్ శ్రీ శుభకర రావు మరియు మెడికల్ సూపెరింటిండెంట్ డా గౌతమ్ రామ్ పాల్గొన్నారు

# "పేరాబత్తుల" గెలుపు చరిత్రాత్మకం...



**-కూటమిపై విశ్వాసంతోనే అఖండ మెజార్టీ...**

**-నాయకులు,కార్యకర్తలు చేసిన కృషి మరువలేనిది..**

**- కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి**

కాకినాడ జిల్లాకాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 4 :- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం చరిత్రాత్మకమని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. వలసపాకల గ్రామంలో కో ఆర్డినేటర్,మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి, అనంత లక్ష్మి నివాసం వద్ద ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం మొదటి ప్రాధాన్యత ఓట్ల తోనే అత్యధిక మెజారిటీ తో గెలవడం పై హర్షం వ్యక్తం చేస్తూ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ..ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలో ఎన్నడూ లేని విధంగా తొలిసారి కూటమి అభ్యర్థి పట్టభద్రుల



ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం 77,461 మెజార్టీ తో అఖండమైన గెలుపు సాధించడం చరిత్రాత్మకమని అన్నారు. కూటమి పాలనపై విశ్వాసం తోనే ప్రజలందరూ ఏకమై రాజశేఖరం కు ఘన విజయాన్ని అందించారని అన్నారు. ఈ గెలుపులో కీలకంగా క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, పిఓసీ లు వ్యవహరించారని అన్నారు. ప్రతీ 30మంది పట్టభద్రుల కు ఒక నాయకుడికి బాధ్యతలు అప్పగించామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే మెగా డిఎస్సి ద్వారా 16,337 టీచర్ పోస్టులు భర్తీ చేసే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. తల్లికి వందనం కూడా విద్యాసంవత్సరంలో ప్రారంభిస్తారని అన్నారు.అధినేతలు చంద్రబాబు,లోకేష్, మా పిలుపును శిరసావహించి నాడు కూటమి ఎంఎల్ఏ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించారని నేడు కార్యకర్తలు, నాయకులు సుమారు మూడు నెలల పాటు అహర్నిశలు "పేరాబత్తుల" కోసం శ్రమించి కష్టపడ్డారని, వారు పడ్డ కష్టం వలనే పట్టభద్రుల వివరాలు లభ్యమయ్యాయని, వారి ఇండ్లకు వెళ్లి ఓటు అభ్యర్థించడానికి వీలు కుదిరిందని కొనియాడారు. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులను ఓడించాలని తెరవెనుక కుట్రలు చేసి జగన్ చతికిలపడ్డాడని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడే కూటమి పై విశ్వాసం తో మూడు ఎమ్మెల్సీలు అఖండమైన మెజార్టీతో గెలిపించారని గుర్తుచేశారు.



కూటమి ప్రభుత్వంలో రాజ్యసభ ఎంపీ గా సానా సతీష్, ఎమ్మెల్సీ గా పేరబత్తుల రాజశేఖరం గెలుపొందడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.కూటమి అధికారం చేపట్టిన తొమ్మిది నెలల్లో ప్రజలకు ప్రభుత్వము పై వ్యతిరేకత ఉందన్న వైసిపి ప్రచారం అసత్యమని తేలిపోయిందన్నారు.కాకినాడ రూరల్ నియోజక వర్గంలో సుమారు 9వేల ఓట్లు పోలయ్యాయని,నియోజకవర్గంలోని కరప మండలం లో సుమారు 74% కాకినాడ రూరల్ లో సుమారు 61% ఓట్లు పోలయ్యని,కొందరికి వారు పనిచేస్తున్న సంస్థలలో సెలవులు మంజూరు కాకపోవడం, ఎండ తీవ్రత ఎక్కువ గా ఉండడం,దూరప్రాంతలలో ఉద్యోగం చేస్తున్న వారికి సమయానికి టికెట్స్ దొరకకపోవడం,పోలింగ్ సమయం సాయంత్రం వరకు ఉంటుందన్న అపోహలో మిగతా వారు ఓటు వినియోగించుకోలేదని తెలిపారు. ఈ సందర్భంగా పేరాబత్తుల గెలుపును స్వాగతిస్తూ తెదేపా నాయకులు,కార్యకర్తల నడుమ కేకు కటింగ్ చేసి పంచిపెట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కష్టించి పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులను పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాదగయ క్షేత్రంలో ఉండి లెక్కింపు...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ పిఠాపురం నిజం బ్యూరో( రామరాజు) మార్చి 4 :- పాదగయ హుండీ ఆదాయం 11లక్షల 74వేల 660 రూపాయలు శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి పాదగయ దేవస్థానం వారి హుండీ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ సమక్షంలో సిఎఫ్ఓసి రామ్మోహన్ రావు, ఇన్స్పెక్టర్ ఫణీంద్ర కుమార్, జోగా సత్యనారాయణ పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళ వారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం భక్త బృందం సభ్యులు, భక్తులు సమక్షంలో తెరిచి లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ మహాశివరాత్రి పురస్కరించుకుని 17 రోజులు గాను 11,74,660 రూపాయిలు హుండీ ద్వారా ఆదాయం వచ్చిందని ఈసారి ఆదాయం బాగా పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాసరావు, సిఎఫ్ఓసి రామ్మోహన్ రావు ,ఇన్స్పెక్టర్ ఫణీంద్ర కుమార్, జోగా సత్యనారాయణ, ఆలయ సిబ్బంది, భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా కొరియర్ సర్వీసెస్ రవాణా ఏజెన్సీలు తనిఖీలు...





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 4 :కాకినాడ జిల్లా వ్యాప్తంగా కొరియర్ సర్వీసెస్, రవాణా ఏజెన్సీలలో తనిఖీలు %డ% సోదాలు నిర్వహిస్తున్న కాకినాడ జిల్లా పోలీస్. కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి.బిందు మాధవ్, ఐపిఎస్., వారి ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉన్న కొరియర్ సర్వీసెస్, రవాణా ఏజెన్సీలపై తనిఖీలు, సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ సోదాలలో పోలీస్ జగిలాలు, బాంబులను నిర్వీర్యం చేసే విభాగం, స్థానిక పోలీస్ లు పాల్గొనుచున్నారు. కొరియర్ సేవలు, రవాణా సేవలు అందించే ఆఫీస్ లలో దీపావళి బాణాసంచ, ప్రేలుడు పదార్థాలు, పేలుడు సంభవించే గుణం గల రసాయనాలు, మాదకద్రవ్యాలు వంటి వాటి కోసం సోదాలు నిర్వహిస్తూ, అనుమానాస్పద వస్తువులపై ఆరా తీస్తున్నారు. వస్తువులను రవాణా చేసే ముందు పార్సెల్ లేదా బాక్స్ ల యందు ఏమి ఉన్నది, రవాణాకు ముందుగా తెలుసుకొనిన తరువాత మాత్రమే రవాణా చేయాలని, సరుకు లేదా వస్తువులు పంపిన మరియు చేరవలసిన వారి పూర్తి వివరాలు తెలుసుకోవలసిన భాధ్యత రవాణా ఏజెన్సీదేనని ఎస్పీ తెలిపినారు. బాణసంచా, పేలే గుణంగల రసాయనాలు, పదార్థాలను %డ% మత్తు, మాదక ద్రవ్యాల వంటి పదార్థాలను రవాణా చేస్తే, రవాణా చేసిన వారు మరియు రవాణా ఏజెన్సీలపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి.బిందు మాధవ్, ఐపీఎస్. తెలియచేసారు.

# ప్రభుత్వాసుపత్రిని కాకినాడ జిల్లాకు పరిమితం చేయాలి..

### - రోగులు ఎక్కువై సౌకర్యాలు లేక ఇబ్బందులు...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు )మార్చి 4: మూడేళ్ల క్రిందట ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాను మూడు జిల్లాలుగా విభజన చేసి పరిపాలనా వికేంద్రీకరణ చేపట్టి నప్పటికీ కాకినాడలోని జిల్లా ప్రభుత్వాసుపత్రి వికేంద్రీకరణ జరగక పోవడం వలన రోగులు అవస్థలు యధావిధిగా కొనసాగుతున్నాయని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. చివరాఖరికి రోగులను ఆసుపత్రి విభాగాల్లోకి అత్యవసర ఎంఎల్సి నాన్ ఎంఎల్సికి స్ట్రెచ్చర్ మీద తీసుకు వెళ్ళే ఎంఎన్వోల కొరత ఎక్కువ వ్వడం దురదృష్టకరంగా ఉందని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు ఓ ప్రకటనలో పేర్కొన్నారు వుందన్నారు. ఆసుపత్రి మొత్తంగా 180 మంది ఎంఎన్వోల అవసరం వుండగా 110మంది మాత్రమే విధుల్లో వుండడం తగదన్నారు. ఆసుపత్రిలో ఆవరణ కరువై పచ్చదనంపర్యావరణ లోపించడం, భవనాల లేమితో కిక్కిరిసి పోవడం, వాహనాల పార్కింగ్ కాలుష్యంతో అనారోగ్యం ఎక్కువవ్వడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. వైద్యులు వైద్య సిబ్బంది కొరత వలన ఆరోగ్యప్రయోజనాలు తగ్గిపోవడం, డబ్బు ముట్టనిదే పని జరగని నిర్వహణ విమర్శలకు తావిస్తున్నదన్నారు. ఉమ్మడి జిల్లాను మూడు జిల్లాలు చేసిన రీతిగా ప్రభుత్వాసుపత్రిని వేరు చేసి కాకినాడ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ప్రత్యేక వైద్య సేవలు కల్పించే చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలు పేదలకు అందేలా జిల్లా యంత్రాంగం దృష్టి సారించాలని సూచించారు. 7 రెవెన్యూ డివిజన్లు, 64మండలాలు, 57మండల ప్రజా పరిషత్తులు, 1012 పంచాయితీలు, మునిసిపాలిటీలు 14, పట్టణాలు1379 గ్రామాల నుండి వస్తున్న రోగుల సంఖ్యతో కాకినాడ ప్రభుత్వాసుపత్రి తట్టుకోవడం కష్టంగా వుందని రమణ రాజు ఆవేదన వ్యక్తం చేశారు.

# పందలపాక హైస్కూల్ నందు జాతీయ భద్రత దినోత్సవం

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మార్చి 4 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ భద్రత దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సారధ్యంలో వ్యాయామదర్శకులు లయన్ ద్వారంపూడి యువరాజారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ భద్రత దినోత్సవాన్ని నిర్వహించారు విద్యార్థుల చేత రహదారి భద్రత ప్రతిజ్ఞను యువ రాజారెడ్డి చేయించారు విద్యార్థులకు ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు వాహనాలు నడిపేటప్పుడు రోడ్డుపై నడిచి ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి వివరించారు ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని నిబంధనలు తప్పనిసరిగా



పాటించాలని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీర్రెడ్డి,టి.జయ కృష్ణారెడ్డి,



శ్రీనివాసులు రెడ్డి, వల్లీశా.వెంకటరమణ, శ్రీనివాస్, నాగబాబు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు3

# అంగన్వాడీల చలో విజయవాడ మార్చి 10 జయప్రదం చేయండి


### - వేతనాలు పెంచాలని, గ్రాడ్యుటి, మినీల జీవోలు విడుదల చేయాలని డిమాండ్

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) డిసెంబర్ 4:-ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం పిలుపుమేరకు మార్చి 10 అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ వేలాదిగా చలో విజయవాడ ధర్నాకు తరలి రావాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దడాల పద్మ, ఎరుబండి చంద్రావతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిడి గారికి వినతిపత్రం సమర్పించారు. కచేరిపేట సిఐటియు కార్యాలయంలో జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబిరాణి హాజరై మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలపై ప్రకటనలు చేయడం మినహా, జీవోలు విడుదల చేయడం




లేదని, వేతనాల పెంపుపై మాట్లాడకుండా తప్పించుకుంటున్నారని విమర్శించారు. గత సంవత్సరం 42 రోజుల సందర్భంగా ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం మేరకు 2024 జూలైలో వేతనాలు పెంచాల్సి ఉందని, సమ్మె శిబిరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు మంత్రులు సందర్శించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం చేయటం లేదన్నారు. మరోవైపు సెల్ఫోన్ యాప్ ల పేరుతో పని భారం విపరీతంగా పెంచారని, సెంటర్ అద్దెలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా అంగన్వాడీలపై ఆర్థిక భారం మోపుతున్నారని, తక్షణం అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 చెల్లించాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా మారుస్తూ జీవో విడుదల చేయాలని, గ్రాడ్యుటీ అమలుకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆఫీస్ బేరర్స్ సమావేశంలో కోశాధికారి రమణమ్మ, ఎస్తేరురాణి, రాజేశ్వరి, దాడి బేబీ, చామంతి, నీరజ, వీరవేణి, ధనలక్ష్మి, దివ్య, రామలక్ష్మి, తులసి తదితరులు పాల్గొన్నారు.

# 8, 9 తేదీల్లో హరిద్వార్ లో ఎన్ యు జె జాతీయ కన్వెన్షన్




### - కన్వెన్షన్ లో రాష్ట్రంలోని పాత్రికేయ సమస్యలపై తీర్మానం చేయనున్న జాప్

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో (విజయవాడ):ఈ నెల 8, 9 తేదీల్లో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్ లో జరిగే నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ( ఎన్యూజే ) జాతీయ కన్వెన్షన్ లో రాష్ట్రంలో పాత్రికేయులు ఎదుర్కొనే సమస్యలను ప్రస్తావించనున్నట్లు జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) రాష్ట్ర అధ్యక్షుడు ఎండి వి ఎస్ ఆర్ పున్నంరాజు, ప్రధాన కార్యదర్శి ఎం యుగంధర్ రెడ్డిలు తెలిపారు. రెండు రోజులపాటు ఎన్ యు జే అధ్యక్షుడు రాస్ బిహారి, ప్రధాన కార్యదర్శి ప్రదీప్ తివారి ల నేతృత్వంలో జరిగే ఈ కన్వెన్షన్ లో దేశవ్యాప్తంగా పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కన్వెన్షన్ కు రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో జాప్ సభ్యులు హాజరవుతున్నారని, రాష్ట్రంలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను జాతీయస్థాయిలో ప్రస్తావించి ప్రత్యేకంగా తీర్మానం కూడా చేయనున్నమని తెలిపారు. ముఖ్యంగా పాత్రికేయులకు సంబంధించి ఆరోగ్య భీమా, పెన్షన్ ఉద్యోగ భద్రత, సకాలంలో అర్హులైన పాత్రికేయులు అందరికీ ఎక్రిడిటేషన్ కార్డులు, రైలు, బస్సుల్లో రాయితీలు వంటి అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పాత్రికేయులకు ఇల్లు, ఇళ్ల స్థలాల మంజూరులో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# శ్రీ చైతన్య స్కూల్ లో సైన్స్ఎగ్జబిషన్

తూర్పుగోదావరి జిల్లా మార్చి 4 నిజం చెప్తా న్యూస్ :అనపర్తి నియోజకవర్గం అనపర్తి గ్రామంలో శ్రీ చైతన్య స్కూల్ లో నేసనల్ సైన్స్ దినోత్సవన్నీ పురస్కరించుకొని సైన్స్ ఎక్సపో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకీ ముఖ్యఅతిధిగా యూ, వెంకటేశ్వరరావు (ఎమ్ ఎస్ సి ఫిజిక్స్ ప్రొఫేసర్ గవర్నమెంట్ కాలేజ్ )విచ్చేసి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థుల ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్టులు సందర్శించి విద్యార్థులలో సైన్స్ మీద నైపుణ్యాన్ని పెంపొందించాలి అని ప్రతీ సంవత్సరం ఇటువంటి కార్యక్రమంలు నిర్వహించడం చాలా అభినిందంచతగ్గ విషయం అని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ వి.రత్నాజీ, డీన్ .వై.రాజు ప్రైమీరీ ఇంచార్జి విష్ణు మేడం తదితరులు పాల్గొన్నారు.




# సీతారాంపురం కాంప్లెక్స్ నందు కృత్యమేళ

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మార్చి 04 నిజం న్యూస్ సీతారాంపురం కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులందరు కృత్యాధార భోధన చేయాలని సీతారాంపురం సముదాయ ప్రధానోపాధ్యాయులు యం.రామచంద్రు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్యాలు ద్వారా బోధిస్తే విధ్యార్థులు ఆసక్తికరంగా విద్యను అభ్యసిస్తారని అన్నారు. ఖర్చు లేకుండా ప్రకృతిలో దొరికే వనరులను ఉపయోగించుకొని బోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సెక్రటరీ గుగులోత్ అర్జున్ నాయక్,అబ్బూరి సునీల్ కుమార్, లింగాల మహేష్ గౌడ్,జి.మంగిలాల్, వెంకటేశ్వరరావు, నర్సింహా, విజయ్



కుమార్,కవిత,రేణుక,రఘాన్సీ,రాంమూర్తి,సిఆర్పీ జానకీరామ్,కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులందరు పాల్గొన్నారు.


# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజా విజయం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల (నిజం చెపుతాం) ఉమ్మడి గుంటూరు కృష్ణ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆలపాటి రాజా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు. బాపట్ల నియోజకవర్గం నుండి ఎన్డీఏ అభ్యర్థికి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ప్రతి ఒక్క పట్టభద్రునికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ ఘన విజయంతో ఇక ముందు జరగబోయే ఏ ఎన్నికలోనైనా కూటమి అభ్యర్థుల విజయం తథ్యం. ఎందుకంటే రాష్ట్ర ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుని ప్రతి నియోజకవర్గానికి రాష్ట్రంలో అవసరమైన నిధులను సమకూరుస్తూ అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న రథసారథి గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి సాధ్యం కానిది ఏదీ లేదు. నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం. ఉమ్మడి కృష్ణ-గుంటూరు ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన కూటమి కుటుంబసభ్యులకు,మద్దతుగా నిలిచిన పట్టభద్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలియజేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# శ్రీపాల్ రెడ్డి గెలుపు పిఆర్టీయూ కు మలుపు



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మార్చి 04 నిజం న్యూస్ నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో విజయ దుందుభి మోగించిన పింగిలి శ్రీపాల్ రెడ్డి గెలుపు పిఆర్టీయూ సంఘానికి మలుపు లాంటిదని అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత నెల రోజులుగా శ్రీపాల్ రెడ్డి విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పిఆర్టీయూ సంఘ రాష్ట్ర,జిల్లా,మండల బాధ్యులకు,మండల కార్యవర్గ సభ్యులకు, సంఘానికి పట్టుకొమ్మలైన ప్రాథమిక సభ్యులందరికీ మరియు ఈ ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లందరికి కూడా పేరుపేరున పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ పక్షాన హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నమని అన్నారు. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న అపరిష్కృత సమస్యలు పరిష్కరించే విధంగా పిఆర్టీయూ సంఘం చొరవ తీసుకుంటుందని అన్నారు.

# విద్యుత్ అధికారుల పొలం బాట...

**- విద్యుత్ అధికారులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి అక్కడ ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించే కార్యక్రమం.**
**- మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో ఇప్పటివరకు 185 పొలం బాట కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.**
**- ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్లు కాకుండా సరిగ్గా ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తున్నాం.**
**- మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.**
**- జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా సర్కిల్లోని డీఈ టెక్నికల్ అధికారులను సేఫ్టీ అధికారులుగా నియమించాం.**
**- విద్యుత్ ప్రమాదాల నివారణకు విస్తృత ప్రచారం కల్పించి రైతులను చైతన్యం చేస్తున్నాం.**
**- రైతులు వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లో సొంతంగా విద్యుత్ పనులు చేయకూడదని కోరుతున్నాం.**
**- జె, నరేష్, మహబూబాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 4,( నిజం న్యూస్)రైతులకు మెరుగైన , ఉత్తమమైన సేవలు అందించడంలో భాగంగా విద్యుత్ అధికారులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి అక్కడ ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించే కార్యక్రమం "విద్యుత్ అధికారుల పొలం బాట" అని మహబూబాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జె .నరేష్ తెలిపారు. మంగళవారం కొత్తగూడ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో సూపెరింటెండింగ్ ఇంజనీర్ మాట్లాడుతూ, మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు 185 పొలంబాట కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇందులో 1565 వంగిన స్థంబాలు, 2522 లూజ్ లైన్లు , 2685 మధ్య స్థంబాలు ఏర్పాటు చేశామని అన్నారు. ట్రాన్స్ఫార్మర్ల ఫేల్యూర్లు కాకుండా సరిగ్గా ఎర్తింగ్ ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, కెపాసిటర్లు అమర్చడం ద్వారా మోటార్లు మరింత కాలం మన్నిక గా ఉండేందుకు దోహద పడుతాయన్నారు. లో వోల్టేజ్ సమస్య ఉండదన్నారు. ఆటో స్టార్టర్లు కూడా తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. అలాగే జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా సర్కిల్ లోని డి.ఈ టెక్నికల్ ఆధికారులను సేఫ్టీ అధికారులుగా నియమించామని , రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణకు విస్తృత ప్రచారం కలిపించి చైతన్యం కలిపిస్తున్నారని తెలిపారు. రైతులు, వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లో స్వంతంగా విద్యుత్ పనులు చేయకూడదనకోరుతున్నామన్నారు . ఇందులో తక్కువ ఎత్తులో ఉన్న123 ట్రాన్స్ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచామన్నారు .



ప్రమాద భరితంగా ఉన్న డబల్ ఫీడింగ్ , లో లెవెల్ లైన్ క్రాస్సింగ్స్ లను తనిఖీలు చేపట్టి వాటిని సరిచేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకు 121 డబల్ ఫీడింగ్ ,110 లో లెవెల్ లైన్ క్రాస్సింగ్స్ లను మార్చామని తెలిపారు . హార్వెస్టర్ల వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలతో పాటు ఎక్కడైతే లైన్లు తక్కువ ఎత్తులో ఉన్న వాటి స్థానాలలో 9.1 మీటర్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు . తద్వారా ఎత్తు పెరిగి ప్రమాదాలను నివారించగలుతామని చెప్పారు. రైతులకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలు అందించడానికి సంస్థ కట్టుబడి ఉన్నదని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయాలని కోరుతున్నామన్నారు. ఎల్లప్పుడూ రైతులకు అత్యుత్తమ సేవలు అందించడానికి కంకణ బద్ధులై పనిచేస్తున్నామని తెలిపారు.

# బేస్ బాల్ క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్

**- అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 4, (నిజం న్యూస్) సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 2 వరకు జరిగిన ఐదవ రాష్ట్రస్థాయి బేస్ బాల్ సబ్ జూనియర్ బాల బాలికల పోటీల్లో రాష్ట్రస్థాయి లో రన్నర్స్ గా నిలిచిన బాలుర జట్టును మంగళవారం ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అడిషనల్ కలెక్టర్ వీర బ్రహ్మాచారి అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గతంలో సీనియర్ బేస్ బాల్ పోటీల్లో కూడా మూడో స్థానం సాధించారని, ఇప్పుడు సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో ప్రథమ స్థానంలో నిలిచి మహబూబాబాద్ జిల్లా పేరు ప్రతిష్టలు నిలబెట్టాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో బెస్ట్ పిక్చర్ గా అవార్డు అందుకున్న కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ విద్యార్థి పరమేష్ ను, జిల్లా బేస్బాల్ క్రీడాకారులను పథకాలు సాధించేలా ప్రోత్సహిస్తున్న మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీని ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీఅభినందించారు. ఇంకా మరెన్నో పథకాలు సాధించేలా నిత్య సాధన చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ సూచించారు. క్రీడాకారులను, జిల్లా అసోసియేషన్ ను కలెక్టర్ మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బేస్ బాల్ అసోసియేషన్మహబూబాబాద్ జిల్లా సెక్రెటరీ కల్లూరి ప్రభాకర్, డివైఎస్ఓ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎం రుచితను సన్మానించిన ప్రిన్సిపాల్ పేరెంట్స్ కమిటీ సభ్యులు

వరంగల్ ప్రతినిధి మార్చి 4 నిజం చెపుతా%శీ% వరంగల్ పర్వతగిరి మండలం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల అండ్ పాఠశాల యందు ఎం రుచిత ఫస్ట్ ఇయర్ ఎంపీసీ గత కొద్ది రోజుల క్రితం బీహార్ లోని పట్నాలు పాటలీ పుత్ర స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో గెలుపొందిన సందర్భంగా ఎం రుచిత ను పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ పి అపర్ణ ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. ప్రిన్సిపాల్ పి అపర్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు గేమ్స్ లో ముందు రాణించాలని అన్నారు . విద్యార్థులకు జిల్లా స్థాయిలో గాని రాష్ట్రస్థాయిలో గాని జాతీయ స్థాయిలో గాని గేమ్స్ లో పట్టుదల ఉన్న విద్యార్థులకు నా వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని



అన్నారు. మిగతా విద్యార్థులు కూడా వారికి ఇష్టమైన గేమ్స్ లో ముందుండాలని పర్వతగిరి గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల అండ్ కళాశాలకు విద్యార్థులు మంచి పేరు తేవాలని అన్నారు. పేరెంట్స్ కమిటీ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో గెలుపొందడం చాలా సంతోషం అని అన్నారు . మిగతా విద్యార్థులు కూడా రుచిత లాగా జాతీయస్థాయిలో మిగతా విద్యార్థులు కూడా గెలుపొందాలని మీకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా మా పేరెంట్స్ తరఫున సహకారం ఉంటుందని పేరెంట్ కమిటీ అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వైస్ ప్రిన్సిపాల్ జోష్నా బైస్ ప్రిన్సిపాల్ స్వాతి పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఇల్లందుల రాణి వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి పేరెంట్స్ కమిటీ సభ్యులు మంకాల యాదగిరి పొన్నగంటి స్వామి ఉపేందర్ ములుగు సుమలత గోగులాలపాక స్వప్న బండారి రాజు కుమార్ పేరెంట్స్ కమిటీ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పరీక్షల సమయంలో డిజె సౌండ్స్ పెడితే జైలుకే

**- బి.నంది రామ్ ఏసీబీ వరంగల్**



వరంగల్ ప్రతినిధి మార్చి 4 నిజం చెప్తాతా%శీ% వరంగల్ తేదీ 05-03-2025 నుండి ఇంటర్మీడియట్ ఎగ్జామ్ జరుగుతున్నందువలన మరియు ఎస్ఎస్సి ఇతర ఎగ్జామ్స్ పరీక్షలు ఉన్నందువలన వరంగల్ ప్రజలు కు తెలియజేయునది ఏమనగా వివాహ ఊరేగింపులలో మరియు ఇతర వేడుకలలో డిజె సౌండ్స్ పెట్టి విద్యార్థులకు వృద్ధులకు చిన్న పిల్లలకు మరియు సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించే డిజె సాంగ్స్ నడిపి ఆపరేటర్ పై డీజే ల యజమానులపై మరియు వేడుకల కోసం డిజె సాంగ్స్ ని మాట్లాడుకునే వారిపై కేసులు నమోదు చేసి డీజేలను సీజ్ చేసి వారిపై జైలుకి పంపబడతామని కావున డిజె సౌండ్స్ నిర్వాహకులు మరియు వేడుకలు జరుపుకునే వారు పై విషయమును దృష్టిలో పెట్టుకుని ఎటువంటి వేడుకలను విద్యార్థుల ఎగ్జామ్స్ జరుగుతున్న సమయంలో డీజేలు వాడకూడదని డిజె సాంగ్స్ పెట్టకుండా విద్యార్థులకు ఇబ్బంది కలిగించవద్దని వరంగల్ డివిజన్ పోలీస్ బి నంది రామ్ ఏసిపి వరంగల్ నగర ప్రజలకు తెలియజేయడం జరిగింది

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో సర్వం సిద్ధం

**- అద్వైత్ కుమార్ సింగ్.జిల్లా కలెక్టర్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 4, (నిజం న్యూస్)నేటి నుండి (అనగా) మార్చి5, ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం,జిల్లాలో నీట్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,మార్చి 5, ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో సర్వం సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ మంగళవారం అన్నారు, జిల్లాలో (20) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ఇంటర్మీడియట్, ఒకేషనల్ కలిపి (9317) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, చీఫ్ సుపర్డెంట్స్ (20)మంది, డిపార్మెంట్



అధికారులు (20) మంది తదితర సిబ్బందితో కలిసి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనీ సిద్ధంగా ఉన్నామని చెప్పారు,జిల్లాలో నీట్ పరీక్షల నిర్వహణ కోసం పట్టణంలోని మోడల్ స్కూల్, సాంఘిక సంక్షేమ శాఖ స్కూల్, లను పరిశీలించారు, క్లాస్ రూమ్ము, పరిసరాలను కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, ల్యాబ్, తదితర గదులను తనిఖీ చేశారు. పరీక్షలకు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించారు, కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కే.వీరబ్రహ్మాచారి, మహబూబాబాద్ ఆర్డిఓ కె.కృష్ణవేణి, డిప్యూటీ సూపరెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ .రవీందర్ రెడ్డి, సంబంధిత విభాగాల సిబ్బంది అందరూ ఉన్నారు.

# భూపాలపల్లి ఏరియా వర్క్ షాపును సందర్శించిన ఐఎన్టియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్

భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 4: భూపాలపల్లి ఏరియా వర్క్ షాపు ను సందర్శించిన ఐఎన్టియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య కార్మికులను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకోవటం జరిగింది. ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ కి సొంత ఇంటి పథకం వెంటనే అమలు చేయాలని, ?మారు పేర్లను సరి చేయాలని, ?వివిధ డిజిగ్నేషన్ లకు సంబంధించి క్యాడర్ స్కీం అమలు పర్చాలని,ప్లే డే లను గతంలో ఉన్న విధంగా అమలు చేయాలని (ఎన్-1 రద్దు చేయాలని) మరియు అనేక సమస్యల పై మెమోరాండం ఇవ్వడం జరిగిందని కార్మికులకు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం లో ఏరియా వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ కూతురు కుమార్,కేంద్ర కమిటీ నాయకులు రాజి రెడ్డి, బ్రాంచ్ కమిటీ నాయకులు బాబుమియా, బి.సుధాకర్,కోట శ్రీనివాస్ మరియు ఐఎన్టియుసి నాయకులు పాల్గొన్నారు.

# మామునూరు ఎయిర్పోర్ట్ సర్వేను అడ్డుకున్న రైతులు గ్రామ సభలు పెట్టండి మాకు న్యాయం

వరంగల్ ప్రతినిధి మార్చి 4 నిజం చెప్తాతావరంగల్ మామునూర్ ఎయిర్పోర్ట్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగింది. అందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల చే సర్వే చేపట్టడం జరిగింది. మాను ఎయిర్పోర్టు సర్వేకు వచ్చిన అధికారులను రైతులు సర్వే చేయకుండా రోడ్ ఎక్కిన రైతులు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ సందర్భంగా నక్కలపల్లి గుంటరుపల్లి నల్ల గుంట గాడేపల్లి గ్రామాలకు చెందిన రైతులు మార్కెట్ ధరకే తగ్గినట్టుగా పరిహారం ఇస్తే భూములు ఇస్తామంటున్న రైతులు 200 మంది రైతులు ఆందోళన చేస్తూ జై జవాన్ జై కిసాన్ అని నినాదాలు తీయడం జరిగింది. రైతులు ధర్నా సందర్భంగా ఎలాంటి ఆలోచనయ సంఘటనలు జరగకుండా భారీగా మోహరించిన పోలీసులు ధర్నాకు అనుమతి లేదు అని రైతులతో వారిస్తున్న పోలీసులు రైతులు మాట్లాడుతూ ఎయిర్పోర్టు డెవలప్మెంట్ సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులకు మంత్రి కొండ సురేఖ ది ఒక మాట స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఒక మాట రైతులు



మాట్లాడుతూ మంత్రి ఎక్కువగా భూమికి భూమి ఉంటుంది అన్నారు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి భూమికి భూమి ఇవ్వకుండా డబ్బులు ఇస్తామని అన్నారు అని రైతులు ధర్నాలో తెలియజేయడం జరిగింది మంత్రి ఎమ్మెల్యే వీళ్లిద్దరే సరిగ్గా లేరు. వీళ్లు మమ్ముల్ని పట్టించుకోవడం లేదు ఇప్పటివరకు మా దగ్గర వచ్చి హామీ ఇవ్వలేదు ఎకరానికి రూపాయలు ఐదు కోట్లు గ్రామానికి హైవే ఇస్తేనే సర్వేకు సహకరిస్తామని రైతులు నిరసన తెలిపినారు ఇప్పటికైనా మంత్రి ఎమ్మెల్యే ప్రభుత్వం కలెక్టర్ స్పందించి మాకు న్యాయం చేయాలని అంతవరకు సర్వేకు సహకరించమని రైతులు ఉన్నారు ఈ కార్యక్రమంలో నక్కలపల్లి గుంటూరు పల్లి గాడపెల్లి నల్లగుంట గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు

# అలియాన్స్ ఫౌండేషన్ ప్రారంభించిన మేనేజింగ్ డైరెక్టర్ అల్లు కృష్ణారెడ్డి



వరంగల్ ప్రతినిధి మార్చి 4 నిజం చెపుతా%శీ% వరంగల్ అలయన్స్ ఫౌండేషన్ ను ప్రారంభించిన మేనేజింగ్ డైరెక్టర్ అల్లు కృష్ణారెడ్డి మాట్లాడుతూ పి ఎం ఈ జి పి ద్వారా చదువుకున్న నిరుద్యోగులు ఉద్యోగం లేక కాలిగా ఉన్న వారికోసం ఈ సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగింది గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్న వారికి చిన్న కుటీర పరిశ్రమల ద్వారా 10 లక్షల నుండి కోటి రూపాయల దాకా రుణాన్ని అలయన్స్ ఫౌండేషన్ ద్వారా బ్యాంకులు వారితో కన్సల్ట్ లోన్స్ ఇప్పియ్యడమే జరుగుతుంది. ఈ కులాలు రాజకీయ అతీతంగా కాకుండా అలయన్స్ ఫౌండేషన్ లో మీరు భాగస్వాములై సద్వినియోగం చేసుకోవాలి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జనరల్ ఫిజికల్ అండ్ క్యాస్ట్ వారందరూ లోనికి అర్హులు పౌండేషన్ ద్వారా అన్ని లోన్స్ సభ్యుడు ద్వారా ఇవ్వడం జరుగుతుంది. దీన్ని అందరూ సద్వినియం చేసుకోవాలని కృష్ణారెడ్డి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ డిప్యూటీ చైర్మన్ కె రాములు బిజెపి మాజీ ప్రెసిడెంట్ రావు పద్మ బిజెపి డిస్టిక్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి జక్కుల రంజిత ఐదవ డివిజన్ కార్పొరేటర్ అలయన్స్ ఫౌండేషన్ డిస్టిక్ ఆఫీసర్ మండలాల శ్రీనివాస్ అనిల్ పాల్గొనడం జరిగింది

# బిఆర్ఎస్, బిజెపి అసత్యాలను తిప్పి కొట్టండి



**- ఎంపి పోరికబలరాం నాయక్.**

గార్ల, మార్చి 4, నిజం న్యూస్:-తెలంగాణ రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా బిజెపి బీఆర్ఎస్ కలిసి చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు గార్ల మండల కేంద్రంలోని వివాహ కార్యక్రమం కు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ ఆహ్వానం మేరకు గార్ల విచ్చేసిన స్థానిక ఎంపీ పోరిక బలరాం నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బిజెపి టిఆర్ఎస్ పార్టీ ఓర్వలేక చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలని త్వరలో మరిన్ని ఉద్యోగాలు ఉపాధి కల్పించి నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా గార్ల మండల అఖిల పక్షం కమిటీ తరపున ఇచ్చిన దరఖాస్తులు పరిశీలించి గార్లలో మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ నిలుపుదల కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి,అతి త్వరలో రైలును గార్లలో నిలుపుదలకు పునరుద్ధరిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావూరి వెంకటరామయ్య, సూర్యపురెడ్డి వెంకటరెడ్డి, గుండా వెంకట్ రెడ్డి, మాలోత్ వెంకట్ లాల్ ధనియాకుల రామారావు జర్పుల పృథ్వీ కరెంటు శ్రీను, అఖిలపక్ష నాయకులు జడ సత్యనారాయణ కందునూరి శ్రీనివాస్ గుగులోత్ సక్రు ఈశ్వర్ లింగం మాలోతూ శాంతి శివాజీ, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల పరిసరాలలో గుంపులుగా ఉండటం నిషేధం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్



వరంగల్ ప్రతినిధి మార్చి 4 నిజం చెప్తాతాము వరంగల్ పోలీస్ కమిషనర్ని పరిధిలో రేపటినుండి ఈ నెల తేదీ.. 05-03-2025 నుండి తేదీ..25-03-2025 వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు సాదా సజీవుగా నిర్వహించేందుకు పరీక్షలు నిర్వహించి పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో 163 బి ఎం ఎస్ చట్టం అమలు అవుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు అనుసరించి రేపటి నుండి గుంపులు ఉండడం ర్యాలీలో సభలో ధర్నాలు సమావేశాలు నిర్వహించడం ఊరేగింపులు డిజాలు చేయడం నిషేధించబడ్డాయి అలాగే పరీక్ష సమయాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఎవరైనా ఈ ఉత్తర్వులు అతిక్రమించినచో వారిపై చట్ట పర్యాయపదమైన చర్యలు తీసుకోబడతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ వరంగల్ ప్రజలకు యువకులకు తెలియజేయడం జరిగింది

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో మౌలిక సదుపాయాలు కల్పించాలి...

**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 4, (నిజం న్యూస్)రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా ప్రతి పరీక్షా కేంద్రంలో తగిన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు సాగేలా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు.

**త్రాగునీరు, శుభ్రమైన వాష్ రూమ్‌లు అత్యవసరం...**

ఈ వేసవి కాలంలో ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో పరీక్షా కేంద్రాల్లో త్రాగునీటి సదుపాయం తప్పనిసరిగా ఉండాలని బానోత్ దేవేందర్ అన్నారు. అంతేగాక, చాలా పరీక్షా కేంద్రాల్లో వాష్‌రూమ్‌లు అందుబాటులో లేకపోవడం, ఉన్నవి శుభ్రంగా లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఒక నిమిషం ఆలస్యం నిబంధనను ఎత్తివేయాలి...**

ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం, పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను హాల్‌లోకి అనుమతించడం లేదు. అయితే, రవాణా సమస్యలు, అనుకోని పరిస్థితుల వల్ల కొన్ని సార్లు విద్యార్థులు కొంత ఆలస్యంగా పరీక్షా కేంద్రాలకు చేరుకుంటున్నారు. ఇలాంటి విద్యార్థులకు పరీక్ష రాసే అవకాశం లేకపోవడం అన్యాయమని, కనీసం 15 నిమిషాల సడలింపు ఇవ్వాలని ఆయన సూచించారు.

**విద్యార్థుల ప్రయాణ సౌకర్యం - అదనపు బస్సుల ఏర్పాటు అవసరం. పిడిఎస్యు దేవేందర్..**

గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల నుండి పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిడిఎస్యు జిల్లా ప్రధాన బానోత్ దేవేందర్ అన్నారు. కొంతమంది విద్యార్థులు ఆటోలు లేదా ఇతర ప్రైవేట్ వాహనాలనువినియోగించుకోలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో, పరీక్ష సమయానికి అనుగుణంగా అదనపు బస్సులను నడపాలని, గ్రామాల నుండి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

**పరీక్షా కేంద్రాల్లో వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలి. పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్..**

ఎండలు ఎక్కువగా ఉండటంతో విద్యార్థులకు అస్వస్థత కలిగే అవకాశం ఉంది. కొన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు చాకచక్యంగా పరీక్షలు రాయలేని పరిస్థితులు తలెత్తుతున్నాయి. విద్యార్థుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్యుడిని నియమించాలి. అలాగే, అత్యవసర పరిస్థితులలో ఉపయోగించేందుకు ప్రథమ చికిత్స సదుపాయం కూడా కల్పించాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన బానోత్ దేవేందర్ విజ్ఞప్తి చేశారు.

**ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి. పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్....**

ఈ అంశాలన్నింటిపై ప్రభుత్వం గంభీరంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు




కలగకుండా పరీక్షా నిర్వహణ పకడ్బందీగా సాగేలా చూడాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ కోరారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు సహాయపడేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, పరీక్షా కేంద్రాలపై పర్యవేక్షణను బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలి..**

ఇంటర్మీడియట్ పరీక్షలు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే కీలక దశ. తగిన మౌలిక సదుపాయాలు లేకపోతే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి లోనవుతారు. కావున విద్యార్థులకు అనుకూలంగా అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థలు, రవాణా శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు సంయుక్తంగా సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ గట్టిగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నవీన్, వినేష్, రెడ్డి, ప్రేమ్, సందీప్, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేసిన ప్రిన్సిపాల్ పి అపర్ణ పేరెంట్స్ కమిటీ

వరంగల్ ప్రతినిధి మార్చి 4 నిజం చెప్పుతా%శీ% వరంగల్ పర్వతగిరి గురుకుల సాంఘిక సంక్షేమ కళాశాల అండ్ పాఠశాల యందు తేదీ 05-03-2025 రోజునుండి ఇంటర్మీడియట్ ఎగ్జామ్ జరుగుతున్న సందర్భంలో విద్యార్థులకు ఎగ్జామ్ ఫ్యాట్స్ పెన్నులు మెటీరియల్ పంపిణీ చేసిన పేరెంట్స్ కమిటీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ పి అపర్ణ పిల్లలకు 160 పరీక్ష రైటింగ్ ప్యాడ్స్ మరియు 160 పెన్నులను ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేయడం జరిగింది అనంతరం ప్రిన్సిపాల్ పి అపర్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు రేపటినుండి జరగబోయే ఇంటర్ ఎగ్జామ్స్ కు విద్యార్థులు రిపేరు కావాలని ఎగ్జామ్స్కు మంచిగా రాసి ఉపాధ్యాయ బృందానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులు పరీక్షలు ఇలాంటి ఆలోచనలు లేకుండా ఎగ్జామ్స్కు ప్రిపేర్ అయి మంచిగా రాయాలని ప్రిన్సిపాల్ పి అపర్ణ విద్యార్థులకు తెలియజేయడం జరిగింది పేరెంట్స్ కమిటీ మాట్లాడుతూ మన పాఠశాల అండ్ కళాశాల లోనే కాకుండా జిల్లా స్థాయిలో మంచి మార్కులు తెచ్చుకోవాలని మన పాఠశాల నుండి జాతీయ స్థాయి వరకు వెళ్లిన విద్యార్థులు ఉన్నారు గేమ్స్ లో



అలాగే పరీక్షల గుడు మంచి మార్కులు తెచ్చుకొని డిస్టిక్ స్టాప్ రావాలని మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు తగిన బహుమతులు మా పేరెంట్స్ కమిటీ ద్వారా అందజేస్తామని కావున విద్యార్థులు పరీక్ష సమయంలో కష్టపడి చదువుకొని ఎగ్జామ్స్ ప్రిపేర్ కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వైస్ ప్రిన్సిపాల్ జ్యోత్స్న రైస్ ప్రిన్సిపాల్ స్వాతి పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఇల్లందుల వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి కమిటీ సభ్యులు మాన్కాల యాదగిరి పొనుగంటి స్వామి ఉపేందర్ ములుగురి సుమలత గోగుల లావణ్య అయినాపాక స్వప్న బండారి రాజు రాజకుమార్ పేరెంట్స్ కమిటీ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వామపక్షాల ఆధ్వర్యంలో ఎస్కెఎం నిరసన కార్యక్రమం

గార్ల, మార్చి 4, నిజం న్యూస్:-వామపక్ష నాయకులు, మరియు ఎస్ కే యం నాయకులు, జడ సత్యనారాయణ సక్రు నాయక్ అలవాల సత్యవతి జంపాల వెంకన్న కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ కేంద్రముగా జరిగిన రైతాంగ పోరాటానికి తల వంచి రైతులకు క్షమాపణ చెపుతూ 3 నల్ల చట్టాలను రద్దు చేస్తు కనీస మద్దతు ధర చట్టం ఎం ఎస్ పి పార్లమెంట్ ద్వారా తీసుకు వస్తామని రైతు రుణ విముక్తి చట్టాన్ని తీసుక వస్తానని 20 20 నూతన విద్యుత్ సవరణ చట్టం బిల్లు రద్దు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఆ చట్టాలని రద్దు చేస్తామని చెప్పిన ఇప్పటివరకు ఆచరణలో మాత్రం శూన్యమై రైతుల మెడలో ఉరితాడుగా మారిందని మోడీ సర్కార్ రద్దు చేస్తామన్న చట్టాలను రద్దు చేయాలని జాతీయ మార్కెట్ రద్దు చేయాలని గార్ల మండల వామపక్ష నాయకులు డిమాండ్ చేస్తూ గార్ల నెహ్రూ సెంటర్ లో మంగళవారం నాడు, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగం లోకేశ్వరరావు మాన్య నాయక్ మట్టపల్లి వీరభద్రం సూత్రపు మనోహర్ అంబటి వీరస్వామి అలవాల రామకృష్ణ కందునూరి మహేశ్వరరావు తెలగర్ల నాగేశ్వరరావు జి శంకర్ నాగరాజు రమేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# లైన్మెన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సన్మాన కార్యక్రమం

భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 4: లైన్మెన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నాడు భూపాలపల్లి డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో అన్ మ్యాన్నుడ్, ఆర్టీసన్స్, జేఎల్ఎం, ఏఎల్ఎం, ఎల్ఎం, ఎల్ఐ, ఎస్ఎల్ఐ, ఎఫ్ఎం లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజనల్ ఇంజనీర్ పాపి రెడ్డి, డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్) వెంకటేశం, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ డి. నాగరాజు హాజరయ్యారు. అలాగే అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇంజనీర్లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఈ వేడుకను మరింత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, అన్ మ్యాన్నుడ్, ఆర్టీసన్స్, జేఎల్ఎం, ఏఎల్ఎం, ఎల్ఎం, ఎల్ఐ, ఎస్ఎల్ఐ, ఎఫ్ఎం లు సంస్థాభివృద్ధికి అందిస్తున్న అపరిమిత సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో వారికి మరిన్ని అవకాశాలు అందించాలని తెలిపారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగేందుకు అహర్నిశలు కష్టపడే ఈ కార్యదక్షుల సేవలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని




పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, లైన్మెన్‌లు తమ అనుభవాలను పంచుకుని, సంస్థ పురోగమించేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# కరెంటు పెట్టి చేపలు పట్టడానికి వెళ్లి వ్యక్తి మృతి

**- ముగ్గురిపై కేసు నమోదు**



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మార్చి 04 నిజం న్యూస్ చేపల వేటకు వెళ్లిన యువకుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన ఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై సతీష్ కథనం ప్రకారం.. మరిపెడ మండలం, పురుషోత్తమాయ గూడెం గ్రామానికి చెందిన జరుపుల కోట, అరుణ దంపతుల కుమారుడు జర్పుల శశి(20)బంధువులతో కలిసి గ్రామ శివారు ఆకేరు వాగులో చేపల వేటకు వెళ్లారు. కరెంట్ తీగతో చేపలు పట్టే క్రమంలో ఏమరుపాటు తో విద్యుదాఘాతానికి గురై శశి అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు ఎస్సై తెలిపారు.ముగ్గిరిపై కేసు నమోదు ..గతంలో ఇలాంటి సంఘటనలు జరిగినా కానీ నిర్లక్ష్యం వహించి చేపల వేటకు ప్రేరేపించి శశి మృతికి పరోక్షంగా కారణమైన జరుపుల శ్రీను, బానోత్ లాలు, బానోత్ యోగి లపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు మరిపెడ ఎస్ ఐ సతీష్ తెలిపారు.

# చిట్యాల గ్రామాన్ని విలీనం చేయొద్దు

**- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చ్ 04 (నిజం చెపుతాం)వనపర్తి మండలం చిట్యాల గ్రామాన్ని వనపర్తి మునిసిపాలిటీలో విలీనం చేయకూడదని కోరుతూ మంగళవారం గ్రామ నాయకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. అందుకు సనుకులంగా స్పందించిన ఎమ్మెల్యే గ్రామసభ నిర్వహించి గ్రామస్తుల అభిప్రాయం మేరకే నిర్ణయం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి సూచించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ రవికుమార్ మాజీ ఉపసర్పంచ్ నరసింహ పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ అభ్యర్తి మల్కా కొమరయ్య విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన బిజెపి శ్రేణులు





తంగళ్లపల్లి, మార్చి 3, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిజెపి పార్టీ అభ్యర్థి మల్కా కొమరయ్య ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల హర్షిస్తూ టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసిన బిజెపి శ్రేణులు. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, ఉపాధ్యక్షుడు ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి ఇట్టుకల రాజు, శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కన్నె అరుణ్, ఓబిసి మోర్చా అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, జంగం కిషన్, బక్క శెట్టి రాజు, ఆశీర్వాద్, లక్ష్మారెడ్డి, మధుసూదన్, సురేష్, మహేందర్, జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

# చందుర్తి మండల కేంద్రంలో బిజెపి సంబరాలు



చందుర్తి మార్చి4 (నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రంలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన టీచర్స్ అభ్యర్థి ముల్క కొమురయ్య భారీ మెజారిటీతో మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు కృతజ్ఞతా తెలియజేస్తూ మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించారు, ఈ సంబరాల కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ముల్క కొమురయ్య గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ పొంచేట్టి రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి గంగరాజు, పత్తిపాక శ్రీనివాస్, కొక్కుల నరేష్, తోట శంకర్, అయోధ్య పర్శరాములు, మట్కమ్ మల్లేశం, లింగాల రాజయ్య, సిరికొండ తిరుపతి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఏర్పాటు గురించి కలెక్టర్ ఆదర్శ్ సురభి..ఐఏఎస్‌కి వినతి

**- వనపర్తి జిల్లా కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ కమిటీ**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చ్ 04 (నిజం చెపుతాం)గత 35 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ అంతట (క్యాపో) కాన్ఫిడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ కన్స్యూమర్ ఆర్గనైజేషన్, ప్రస్తుతం రెండు రాష్ట్రాలుగా విడిపోయి, తర్వాత 2014 తెలంగాణ రాష్ట్రం వినియోగదారుల సంఘాల సమాఖ్య. (క్యాట్కో) తెలంగాణ రాష్ట్రంలోని పట్టణాలు, గ్రామాలలో ఉన్నటువంటి సంఘాలతో ఏర్పడినటువంటి మా సమస్త వినియోగదారుల చైతన్య సదస్సులు, సమావేశాలు, పాఠశాలలో కళాశాలలో గ్రామీణ ప్రాంతాలలో నల్సార్ యూనివర్సిటీ సహకారంతో వివిధ చైతన్య కార్యక్రమాలు యధావిధిగా నిర్వహిస్తున్నాం. వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం సెక్షన్ 8 ( ఏ )ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఏర్పాటు చేసి, మా క్యాట్కో కార్యవర్గ సభ్యుల యొక్క స్థానం కల్పించగలరని ప్రార్థిస్తున్నాం. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రెసిడెంట్ బంకల రవీందర్. వైస్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకటేష్, దయాకర్,శివప్రసాద్, ప్రతాపరెడ్డి. వంగూరి సునీత పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చ్ 04 (నిజం చెపుతాం)మార్చి 31 చివరి నాటికి 25 శాతం రాయితీ తో ఎల్.ఆర్.ఎస్ చేయించుకొండి.ఎల్. ఆర్.ఎస్ లేని వారు మార్చి 31తర్వాత ఇల్లు కట్టుకోవాలనుకుంటే ఎలాంటి రాయితీ లేకుండా ప్రస్తుత మార్కెట్ వాల్యూ కు 14 శాతం పెనాల్టీతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది.కచ్చా లేఅవుట్, ప్లాట్ ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ సదవకాశాన్ని కొనుగోలుదారులు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.మార్చి 31 నాటికి కచ్చా లే అవుట్ లు, ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.ఎల్.ఆర్.ఎస్ పై అవగాహన కల్పించేందుకు మంగళవారం ఉదయం వనపర్తి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానర్ లు,లే అవుట్ రైటర్ లు, బిల్డర్లతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.2020 తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్నవారు జిల్లాలో 29 వేల మంది ఎల్.ఆర్.ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని, కానీ ఇప్పుడు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు కేవలం 38 మంది మాత్రమే ముందుకు వచ్చి డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లాలోని అయిదు మున్సిపాలిటీల ద్వారా దాదాపు 25 వేల మందికి నోటీస్ లు జారీ చేసినప్పటికీ ఫోన్ నెంబర్లలో తేడాలు, చిరునామాల్లో తేడాలు ఉండటం వల్ల అవి ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారికి చేరడం లేదన్నారు.లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు,రైటర్ లు,బిల్డర్లు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమాచారం, అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు.నిషేధిత స్థలం లేదా చెరువు,కుంట కింద లేకుంటే ప్లారు యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు. ఏదేని కారణం చేత ఎల్.ఆర్.ఎస్. తిరస్కరణకు గురి అయితే చెక్కించిన డబ్బుల నుంచి 10 శాతం ప్రాసెసింగ్ ఫీజు కింద మినహాయించుకొని మిగిలిన 90 శాతం డబ్బులు తిరిగి ప్లాటు యజమాని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వివరించారు.ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్.ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి



డిమాండు ఉంటుందని తెలియజేశారు.మున్సిపల్ కమిషనర్లు,బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ లు ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సబ్ రిజిస్ట్రార్, మున్సిపల్ కమిషనర్లు బిల్డర్లు లేఔట్ ప్లానర్లు టౌన్ ప్లానింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో ఇంటర్ పరీక్షలకు భద్రత కట్టుదిట్టం

**- పరీక్ష కేంద్రాల వద్ద బిఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలు**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చ్ 04 (నిజం చెపుతాం)ఈ నెల5 వ తేది నుండి 25 వ తేది వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే.ఆ నేపథ్యంలో వనపర్తి జిల్లాలో మొత్తం 25 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు జరగనున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపిఎస్ తెలిపారు.ఈ పరీక్షలు జరుగుతున్న తేదీలలో ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్- 2023 (144) సిఆర్పిసి చట్టం అమల్లో ఉంటుంది. మరియు పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఆయా పట్టణాలలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ కూడదని తెలిపారు. పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరీక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, మరియు పోలీస్ స్టేషన్లో నుండి పరిక్షా పత్రాలు పరిక్షా. కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని సూచించారు. పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఎస్పీ విద్యార్థులకు సూచించారు.

# బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తూడుకుర్తి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంబాక్స్ లు పంపిణీ

నాగర్ కర్నూల్ రిపోర్టర్ 04(నిజం చెపుతాం )తూడుకూర్తి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం అవుతున్న 65 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బహుజన విద్యార్థి సమాఖ్య(బీ ఎస్ ఆఫ్ ) ఆధ్వర్యంలో కంబాక్స్ లు స్వచ్ఛందంగా ఇవ్వడం జరిగింది. ఇ సందర్భంగా బహుజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అంటే ప్రతిభ గల విద్యార్థులు అని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో అందరూ ఉత్తీర్ణులు కావాలని, అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచి, తూడుకుర్తి గ్రామం నుంచి కలెక్టర్లు, డాక్టర్లు ఇంకా పైస్థాయికి ఎదిగి తూడుకుర్తి విద్యార్థులు ప్రభంజనం సృష్టించి గ్రామానికి, ఉపాధ్యాయులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలనీ, అదేవిధంగా బి.ఎస్.ఎఫ్. విద్యార్థి సంఘం విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు మాట్లాడుతూ విద్యార్థులకు పదవతరగతి పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకునే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఇ కార్యక్రమంలో బిఎస్ఫ్ నాగర్ కర్నూల్ టౌన్ అధ్యక్షులు మధు, గ్రామ అధ్యక్షులు గౌరీ భాస్కర్, ఇ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు విష్ణు, శ్రీకాంత్, మధు, సాయి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు రక్షణ కల్పించండి



కల్లూరు మార్చి 4( నిజం న్యూస్ ): జర్నలిస్టులపై మానసికంగా సోషల్ మీడియా వేదికను చేసుకొని దాడులకు పాల్పడుతున్న చోటా నాయకులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ఎస్ఐ డి. హరితకు కల్లూరు మండల జర్నలిస్టు సంఘాలు ఫిర్యాదు చేశాయి. గత కొద్ది రోజులుగా సోషల్ మీడియా వేదికగా పలువురు వ్యక్తులు జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ జర్నలిస్టుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. జర్నలిస్టులను అక్షర జ్ఞానం లేని వారని, అర్ధ జ్ఞానంతో మేధావుల ఫోజులు కొడుతున్నారని, ఎవడ్రా మీకు జర్నలిజం నేర్పిందని, చెత్త లం... కొడకా..! అని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని, గతంలో పలువురు జర్నలిస్టులను చంపేస్తామని బెదిరించి భయభ్రాంతులకు గురి చేశారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పోలీసు వారు విచారణ జరిపి జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అగ్ని బాధితుడికి.. మిత్రులు ఆర్థిక సహాయం



చర్ల మార్చి 4 (నిజంచెపుతాం) విద్యుత్ షాక్ సర్క్యూట్ తో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డ 1990.91 బ్యాచికి చెందిన మిత్ర బృందం మంగళవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల పరిధిలోని వుంజుపల్లి గ్రామానికి చెందిన ఇర్పా ముత్తయ్య పూరి ఇల్లు ఫిబ్రవరి 27వ తేదీ విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ వలన పూర్తిగా కాలి బూడిదై కట్టుబట్టలతో బయటకు వచ్చి నిరాశ్రయయ్యాడు. దీనికి తోడు రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి తిరగలేని పరిస్థితిలో మంచానపడ డం చాలా బాధాకరం విషయం తెలుసుకున్న 1990 -91 బ్యాచికి చెందిన మిత్రులు తన దీనస్థితిని దృష్టిలో ఉంచుకొని సహాయార్థం ఈ ఫండ్రైజింగ్ పోస్టు పెట్టి ఇల్లు నిర్మాణ నిమిత్తం ఇంటికి కావలసిన రేకులు, సిమెంటు స్తంభాల కు అయ్యే ఖర్చు సుమారు రూ25.000 విలువ కలిగిన ఇంటి సామాగ్రిని వితరణను బాధిత కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటేశ్వర్లు, ఎడారి సత్యనారాయణ పున్నం రామకృష్ణ హర్షవర్ధన్, వందే త్రిమూర్తులు, గుంటుపల్లి రవి, తోట మల్ల శ్రీను, దోమల రాజేశ్వరి, శమంతకమని, తడికల రాజు కొంగూరు, వెంకటేశ్వర్లు తదితర మిత్రులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి..



**- సిఐటియు కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి....**

భద్రాచలం మార్చి 4 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంపీ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నర్సారెడ్డి మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి ఏడో తేదీ వరకు జరుగుతున్న కరపత్ర క్యాంపియన్ లో భాగంగా పంచాయతీ కార్మికులకు కరపత్రాల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవరించి నూతన జీవోలు ఉన్నప్పటికీ 12 నుంచి 18 సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు కనీస వేతనాలు ను సవరిస్తూ జీవో విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్య కారణంగా కార్మికుల తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా జీఓ ను సవరించి 26,000 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో పని చేస్తే కార్మిక కుటుంబాలలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పెన్షన్లు మంజూరు చేయాలని తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని రిటైర్మెంట్ తర్వాత కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని నర్సారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కార్మికులు శ్రీనివాస్, సాయి, చెన్నకేశవులు, అనసూయ, సుశీల, రజినీకాంత్, గురవమ్మ ,వెంకటమ్మ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం





ఇల్లంతకుంట మర్చి4(నిజం చెపుతాం ) జిల్లా ఉన్నత పాఠశాల దాచారంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల వీడ్కోలు సమావేశము మరియు పాఠశాల వార్షికోత్సవము జరుపుకోవడం జరిగింది ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా నృత్య ప్రదర్శన చేయడం జరిగింది అదేవిధంగా గత ఐదు సంవత్సరాల నుండి ఈ పాఠశాలచదివి వదిలి వెళుతున్న పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు పాఠశాలతో వారి యొక్క గత స్మృతులను అనుభవాలను విద్యార్థిని విద్యార్థులతో గురువులతో పంచుకోవడం జరిగింది 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి చదివి వెళుతున్న విద్యార్థిని విద్యార్థులకు 10వ తరగతిలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి మేడం సీనియర్ ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, శ్రీను,దావీద్,శ్రీనివాస్,ఆనంద్ కుమార్,సురేష్,సంజీవ్,శ్రవణ్ కోరియో గ్రాపర్లు శివాని-సుమన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల గౌడ్,పంచాయతీ సెక్రెటరీ బాలరాజ్ విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చర్ల ఇసుక రీచ్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్...

**- మణుగూరు మీదుగా చర్లకు పడవ ప్రయాణం**





చర్ల మార్చి4(నిజం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో గల ఇసుక ర్యాంప్ లను జిల్లా కలెక్టర్ కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు...మణుగూరు నుండి గోదావరి నదిపై పడవ ప్రయాణం ద్వారా చర్లకు వరకు ప్రయాణించారు. మంగళవారం మణుగూరు పర్యటన అనంతరం కలెక్టర్ గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి, మణుగూరు మల్లేపల్లి నుండి పడవ ద్వారా చర్ల మండలం పెద్దిపల్లి కు చేరుకున్నారు. అనంతరం చర్లలో వీరాపురం, మొగళ్ళపల్లి , చింతకుంట ఇసుకరీచులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రీచ్ లలో రెవెన్యూ, మైనింగ్,టిఎస్ఎండి లు ఇసుక రవాణా ద్వారా వచ్చే రెవెన్యూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, రెవెన్యూ ను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసుక రీచుల్లో నిల్వ ఉన్న ఇసుక స్టాక్ నిల్వలను పరిశీలించారు. ఇసుక రీచుల్లో స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. సొసైటీలు ఇసుక రవాణా ద్వారా రెవెన్యూ చేకూర్చాలని సూచించారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చర్ల తహసిల్దార్ శ్రీనివాస్ , మైనింగ్ శాఖ అధికారి దినేష్ , సొసైటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బోనకల్‌లో ఘనంగా ప్రెస్ క్లబ్ వన్ వార్షికోత్సవ వేడుకలు

**- మధిర నియోజకవర్గంలో జర్నలిస్టులందరికీ ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి**
**- త్వరలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ను కలుస్తాం%శీ-**
**%- టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు**



బోనకల్, మార్చి 4:నిజం చెపుతా%శీ%: మధిర నియోజకవర్గంలో జర్నలిస్టులందరికీ ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు కోరారు. ఈ విషయమై మధిర నియోజకవర్గంలో అన్ని మండలాల జర్నలిస్టు సోదరులను కలుపుకుని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ను కలుస్తామని తెలిపారు.మంగళవారం బోనకల్ ప్రెస్ క్లబ్ 1 వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేగల వేలాద్రి అధ్యక్షతన మొదటి వార్షికోత్సవ వేడుకలు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ పల్లా కొండలరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు కేకును కట్ చేసి విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పల్లా కొండలరావు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయం మొదటిసారి ప్రారంభించి విజయవంతంగా ఎలాంటి అవాంతరాలు లేకుండా దిగ్విజయంగా సంవత్సరకాలం పూర్తిచేసి, సభ్యులందరు ఐక్యమత్యంతో ముందుకు నడవడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రెస్ క్లబ్ మరింత ప్రజాదారణ పొందాలని కొండలరావు ఆకాంక్షించారు,ప్రస్తుత రాజకీయ పరిస్థితులు-జర్నలిస్టులు వార్త సేకరణ శైలిలో మార్పు అనే అంశంపై పలు సూచనలు సలహాలు తెలిపారు.ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు విస్మరిస్తున్నాయని భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం యూనియన్ తో కలిసి నడవాలని పిలుపునిచ్చారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేగల వేలాద్రి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం తమ కలాన్ని ఎక్కుపెట్టి వాటి పరిష్కారం దిశగా పనిచేయాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం త్వరలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని కలిసి జర్నలిస్టుల సమస్యలపై యూనియన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మందా సత్యానందం,ట్రెజరర్ షేక్ బాజీ షరీఫ్,సహాయ కార్యదర్శి యంగల గౌతం,వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే, ప్రెస్ క్లబ్ సభ్యులు మాగి ముఖేష్, నాగటి రాజశేఖర్,కొణతాలపల్లి నాగేశ్వరావు,సుగ్గల బ్రహ్మం,తగరం రమేష్,దారెల్లి రాకేష్ తదితరులు హాజరయ్యారు.

# కుంజా చిన్నక్కఆశయ సాధనకై.. పోరాడుదాం..

**- పొడు భూములకు త్రీ ఫేస్ కరెంటు కల్పించాలి....**
**- గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి.. కారం నరేష..**



చర్ల మార్చి4( నిజం చెపుతాం) కుంజా చిన్నక్క ఆశయ సాధనకై పోరాటాలకు సన్నద్ధం కావాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘంజిల్లా సహాయ కార్యదర్శి కారం నరేష్ పిలుపునిచ్చారు మంగళవారం దానలయ పేట గ్రామంలో చిన్నక్క ఐదవ వర్ధంతి కార్యక్రమా నిక్కి ఆయన హాజరయ్యారు. ముందుగా పతాకావిష్కరణ సిపిఎం గ్రామ సీనియర్ నాయకులు కుంజా భద్రయ్య ఆవిష్కరించారు అనంతరం కారం నరేష్ మాట్లాడుతూ చర్ల మండలంలో ఆర్ కొత్తగూడెం గ్రామంలో పోడు భూముల పోరాటంలో ముందుండి నడిపించిన నాయకురాలు చిన్నక్క అన్నారు ఎంపీటీసీగా మండల వైస్ ఎంపీపీ గా ఉన్నంతకాలం ప్రజలకు సేవ చేశారని ఆనాటి పోరాటాలు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని. ఆమె ఆశయ సాధనం కోసం పోరాటాలు చేయడమే ఆమెకు మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు . పోడు భూములకు త్రి ఫేస్ కరెంటు సౌకర్యం కల్పించాలిఎన్నో ఏళ్ల నుంచి పోరాటాలు నిర్వహించి సాధించుకున్న పోడు భూములకు పట్టాలు ఆధారాలు ఉన్న నీటి ఆధారం లేక రైతులు ఎంత ఇబ్బంది పడుతున్నారని పండిన పంట ఎండకు ఎండి ఇబ్బందులకు గురవుతున్నారని పోడు భూములు కలిగిన గ్రామాలకు త్రీఫేస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు కూంజా శ్వేత. అఖిల్. కారం వెంకటేశ్వర్లు నూప కృష్ణ సుధకర్ వీరమ్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రేమతో నిండిన హృదయమే నిజమైన సంపద..

**- కరకగూడెం ఎస్సై రాజేందర్ ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం**
**- వలస ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ**



కరకగూడెం: మార్చి 04 (నిజం న్యూస్): ప్రేమతో నిండిన హృదయమే నిజమైన సంపదని కరకగూడెం ఎస్సై రాజేందర్ అభిప్రాయపడ్డారు.మంగళవారం 'ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్'సభ్యులు, కరకగూడెం గ్రామీణ వైద్యులు షేక్ సోందుపాషా ఆధ్వర్యంలో మండలంలోని అంగోరుగూడెం వలస ఆదివాసీ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్సై పాల్గొని సుమారు 50 కుటుంబాలకు దుప్పట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సమాజ సేవలో ఎనలేని సంతృప్తి దాగివుంటుందని ప్రతీ ఒక్కరూ ప్రస్తుత రోజుల్లో అభాగ్యులకు ఏదో రూపంలో అండగా నిలబడలన్నారు.అంతేకాకుండా ఏజెన్సీలో ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయంమని ప్రసంసించారు.అనంతరం ఫౌండేషన్ సభ్యులు సోందుపాషా మాట్లాడుతూ..ప్రజల అవసరాలను గుర్తించి రానున్న రోజుల్లో పేదలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు,పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# డైలీ వేస్ కార్మికుల వేతనాల తగ్గింపును నిరసిస్తూ 12 నుండి సమ్మె

**- ఐటిడిఏ పిఓ కి సమ్మె నోటీస్ అందించిన సిఐటియు....!**

భద్రాచలం మార్చి 4 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:హాస్టల్ డైలీ వేస్ కార్మికుల వేతనాలను తగ్గిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 64 ని రద్దు చేస్తూ కార్మికుల వేతనాలు యధావిధిగా కొనసాగించాలని లేనిపక్షంలో ఈ నెల 12 నుండి సమ్మె బాట పడతామని సిఐటియు జిల్లా అధ్యక్షులు కలగాని బ్రహ్మచారి హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఐటీడీఏ పిఓ బి రాహుల్ కి సమ్మె నోటీస్ ని అందించారు. ఈ సందర్భంగా బ్రహ్మచారి మాట్లాడుతూ కార్మికుల పొట్ట కొట్టే జీవో నెంబర్ 64 వెంటనే రద్దు చేయాలని ఇప్పటివరకు ఇస్తున్న వేతనాల సర్కులర్ ప్రకారంగానే కార్మికులకు యధావిధిగా వేతనాలు చెల్లించాలని



డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 64 ఉన్నాయి రద్దు చేయాలని కోరుతూ గత మూడు నెలలుగా అనేక రూపాలలో డైలీ వెజ్ కార్మికులు పోరాటాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. కార్మికులకు కీడు చేసే జీవో నెంబర్ 64 ని అమలు చేస్తే 26 వేల రూపాయల వేతనం కాస్త 11700 కి తగ్గిపోతుందని 11 వేల తో కార్మికుడు ఎలా బతకాలని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు కార్మికుల వేతనాలు పెంచాలని తప్ప ఇటువంటి అడ్డగోలు జీవోలతో వేతనాలు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికే ఈ సమస్యపై ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో పాటు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి ముఖ్యమంత్రి కార్యాలయానికి గిరిజన శాఖ కమిషనర్ కార్యాలయానికి అనేకమార్లు దరఖాస్తులు పంపామని కార్మికుల సమస్యలపై ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం ప్రభుత్వాలు తీసుకొని నేపథ్యంలో ఈ నెల 12 నుండి తప్పని పరిస్థితులలో నిర్వాదిక సమ్మెకు దిగుతున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డైలీ వెజ్ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి వీరల్లాల్ జిల్లా కమిటీ సభ్యులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాల్లో అవకత వకలకు పాల్పడితే... చర్యలు తప్పవు

**- రేషన్ దుకాణాలు.. తనిఖీ చేసిన.. సివిల్ సప్లై డిటి.**





చర్ల మార్చి 4 (నిజం చెపుతాం)మండలంలోని రేషన్ దుకాణాలను సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ రాజు మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా 23 షాపులను ఆయన సందర్శించారు.బియ్యం కొలిచే యంత్రాలను పరిశీలించారు.లీగల్ మెట్రాలజీ డిపార్ట్ ఆఫీసర్లతో సర్టిఫై చేసి సీలు వేయించారు.. ప్రతి రేషన్ దుకాణంలో అవకతవకలు లేకుండా నిబంధనలు పాటించాలని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని సూచించారు.అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు.. విద్యార్థులను భోజన సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రోలజీ అధికార్లు సిబ్బంది డీలర్స్ షాప్ సేల్స్ మెన్లు తదితరులు పాల్గొన్నారు..

## అక్రమ ఇసుక రవాణా పై ఉక్కుపాదం

**- తాహసిల్దార్, పున్న%శీ% చందర్**



బోనకల్, మార్చి 4. నిజం చెపుతాం:బోనకల్ మండల పరిధిలో కలకోట వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ను తాహసిల్దార్ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే విశ్వసనీయ సమాచారం మేరకు కలకోట వాగు నుంచి, అక్రమ ఇసుక తోలుతున్న ట్రాక్టర్ ను మండల తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అదుపులోకి తీసుకున్నారు.ట్రాక్టర్ నెంబర్. టి యస్ -04-యుడి -2396(త్రివేణు తండ్రి పుల్లయ్య) ఏటువంటి అనుమతులు లేకపోవడంతో, ట్రాక్టర్ ను సీజ్ చేసి తన కార్యాలయానికి తరలించారు,ట్రాక్టర్ యజమానికి నిబంధనల ప్రకారం రూ.5000/- జరిమానా విధించినట్లు తెలిపారు.ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఖమ్మం జడ్చర్ల జాతీయ రహదారిపై ఉన్న చిల్లేపల్లి వద్ద టోల్గేట్ భారీగా దోపిడీ చేస్తున్న టోల్ యాజమాన్యం

**- 20 కిలోమీటర్ల పరిధి లోకల్ వాళ్లకు టోల్ రుసుము రద్దు చేయాలి.**
**- జాతీయ రవాణా సంస్థ అధికారులు ప్రత్యేకంగా చర్య తీసుకోవాల్సిన టోల్గేట్ యజమాన్యంపై.**
**- మట్టి మనిషి వేనపల్లి పాండురంగారావు డిమాండ్.**

సూర్యాపేట జిల్లా మార్చి 4 నిజం చెపుతాం న్యూస్: హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారి విస్తరణ అధ్యాయనానికి 9,86 కోట్లు మంజూరు చేసింది. కేంద్ర ప్రభుత్వం . అరునెలల్లో నివేదిక వస్తు%శీ%ది. హైదరాబాద్ నుంచి కోదాడ వరకు అనేక సమస్యలు ఈ రహదారి వెంట వున్నాయి.. వీటిని ఉమ్మడి జిల్లా ఇద్దరు మంత్రులు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి, పద్మావతి,, జగదీశ్వర్ రెడ్డి, వీరేశం లు అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేసి ఒక ప్రణాళిక రూపొందించాలని స్థానిక ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు ఇబ్బందులు కష్ట నష్టాలు కలగకుండా చూడా లని విజ్ఞప్తి చేస్తున్నాం... సూర్యాపేట దురాజపల్లి గట్టు దగ్గర ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి వారం రోజుల భారీ లింగామతుల జాతర జరుగుతుంది. గతంలో కేవలం ఎడ్లబండ్ల మీద వచ్చేవాళ్ళు ఇప్పుడు కార్లు %ఎఎ% లు లారీలు బస్సుల్లో వస్తున్నారు అవికూడా వేల సంఖ్య లొ వుంటున్నాయి. దానితో కోదాడ మిర్యాలగూడ దారి కి మళ్లీస్తున్నారు ప్రయాణికులను.. ఈ విస్తరణ లొ "సూర్యాపేట దురాజపల్లి గట్టు లింగమ%శీ%తుల జాతర" ను దృష్టిలో పెట్టుకుని అక్కడ ఎలాంటి అంతరాయం అవరోధం కలగకుండా దారిమళ్లింపు జరగకుండా చూడాల్సి%శీ%ది గా మనవి. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాల్సిందిగా కోరుతున్నాం. అవసరం అయితే "లింగమంతుల " గుట్ట వెనక దూరం నుంచి మరొ దారి ఏర్పాటు చేయాల్సింది గా కోరుతున్నాం.అలాగే నార్కెట్ పల్లి తిప్పర్తి మిర్యాలగూడా నేరేడు చర్ల మండలాల నుంచి అమరావతి కి నూతనగా నిర్మించే - విస్తరించే గ్రీన్ ఫిల్డ్ జాతీయ రహదారి ని నిర్మానం గురించి కూడా ఇద్దరు మంత్రులు మిర్యాలగూడ శాస నసభ్యులు అఖిల పక్షం సమావే శం ఏర్పాటు చేసి దానితో ప్రజలకు ఎలాంటి కష్టనష్టాలు రాకుండా ముందు జాగ్రత్తలకు పూనుకోవాలని ..మనవి...టోల్ దోపిడీ..... 20.కి. మీ పరిధిలో టోల్ రద్దు చేయాలి.అలాగే "జడ్చర్ల భద్రాచలం నాలుగు వరుసల జాతీయ రహదారి" విస్తరణ పేరుతో మిర్యాలగూడ కోదాడ రహదారి నాలుగు వరుసలు చేయనే లేదు. ఇంకా చాలా చోట్ల పనులు పూర్తి కాలేదు..ఖమ్మం కోదాడ పనులు చేపట్టిన ఆధాని కోసమనిఆధారబాదరగా ఆలగడపలో టోల్ ప్రారంభం చేసి స్థానికులకు 20 కి. మీ పరిధి ఉచితం చేయకుండా దోపిడికి తెగబడ్డారు.సాధారణంగా జడ్చర్ల భద్రాచలం రహదారి పూర్తి చేసి జాతికి అంకితం చేసాక టోల్ వసూలు చేయాలి కాని పనులు పూర్తి కాకు%శీ%డా నే దోపిడికి తెగబడ్డారు..టోల్ వసుల్లో ఎలాంటి పారదర్శకత లేదు. జవాబుదారి తనం లేదు,,. టోల్ నుంచి 20 కి. మీ పరిధి లోని స్థానికులను మినహాయించాలి..పలు చోట్ల



పూర్థోకావాల్సిన పనులను పూర్తి చేయాలి టోల్ వసూల్ చేసే చోట అటు ఇటు నే నాలుగు వరుసలు వేయనేలేదు.. చాలా చోట్ల ప్రేమాద కర మూలమలుపు లు కూడా వున్నాయి. వాటిని సరి చేయాలి . ఎక్కువగా హుజర్ నగర్ కోదాడ మిర్యాలగూడ నియోజక వర్గ ప్రయాణికులకు ఇది ఆటంకంగా వుంది కాబట్టి హుజర్ నగర్ కోదాడ బాధ్యులు మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకుని స్థానికులకు టోల్ లేకుండా చూడ గలరు. వ్యక్తిగతంగా అందరూ టోల్ వాళ్ళతో ఘర్షణ పడే బదులు సమిష్టిగా అఖిల పక్షం తరుపున ఉద్యమించాల్సింది గా విజ్ఞప్తి.పై మూడు సమస్యలు మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పరిష్క రించాలిమట్టిమనుషులు వేనేపల్లి పాండురంగా రావు చవ్వాబుచ్చిరెడ్డి కొల్లూరు అమృత. కోటయ్యగూడెం.లొడంగి లింగయ్య కోరారు.

## సిసి రోడ్ వేయాలని కోరుతూ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత



తుంగతుర్తి మార్చి 4 నిజం చెపుతాం తుంగతుర్తి .మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం 2 వా వార్డులో గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి సీసీ రోడ్డు శిథిలావస్థకు చేరి వర్షాకాలంలో పూర్తిగా నీళ్లు ఉండడంతో తాము కష్టాలు చవిచూస్తున్నామని వీధివాసులు ఆవేదన వ్యక్తం చేస్తూ, నూతన సీసీ రోడ్డు నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరుతూ మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ప్రత్యేక అధికారి దయానంద్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డును మొదట పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో వీధివాసులైన నెమరు గుమ్ముల సురేందర్ రావు గుజ్జా సురేందర్రావు సందు లలిత ఓరుగంటి శ్రీనివాస్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు

# మార్చి 10 నుండి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ కమిటీలు ఎంపిక

నేరేడుచర్ల మార్చి 4 నిజం చెపుతాం న్యూస్:మార్చ్ 10 వ తారీకు నుండి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ కమిటీలు ఎంపిక చేయడం జరుగుతుందినేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు ఆధ్వర్యంలో మంగళవారం నాడు నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఎస్సీ సెల్ సమావేశం కు ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు , నేరేడుచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్ లు , ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి ఎస్సీ .సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ శాఖ కమిటీలను నిర్వహించటం జరుగుతుందని ఆయన అన్నారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల లో అన్ని గ్రామాల అభ్యర్థులను గెలిపించుకుంటామని వారి గెలుపు కోసం పూర్తిస్థాయిలో కృషి చేస్తామని వారు సంయుక్త ప్రకటన చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపంగ అజయ్ , సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెదపంగ ప్రవీణ్ , మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధపంగ ఆర్కే , ఎస్సీ సెల్ అధ్యక్షులు పాండు నాయక్ , ముకుందపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పల్లె భాస్కర్ , పెంచికల్ దిన్నె యువజన నాయకులు కోడి రెక్క పవన్ , ఫతేపురం గ్రామ శాఖ నాయకులు మచ్చ గోపాల్ , ధార వెంకటేష్ , మేడారం



గ్రామ శాఖ నాయకులు పాతకోటి రత్నం , పల్లె నగేష్ , తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్ దిన్న కోదండ రామాలయం ఆలయ ప్రధాన ద్వారానికి ఇత్తడి తొడుగు 80,000 రూపాయలతోబహూకరణ

**- కర్నాటి కృష్ణవంశీ హైందవి దంపతులు.**



నేరేడుచర్ల మార్చి ,4 /నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామంలోని కోదండ రామాలయం గర్భగుడి ప్రధానద్వారానికి దశావతారాలు, శంకుచక్రాలతో కూడిన ఇత్తడి తొడుగును గ్రామానికి చెందిన కర్నాటి కృష్ణవంశీ, హైందవి దంపతులు రూ.80 వేలు వెచ్చించి చేయించినట్లు ఆలయ అర్చకుడు హరి సురేష్ కుమార్ శర్మ తెలిపారు ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అంజలి పాఠశాలలో లో ఘనంగా సంస్కృతిక, సాంప్రదాయ దినోత్సవం

**- అంజలి స్కూల్లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న.**
**- తాహసిల్దార్ సైదుల్ గౌడ్ , ఎంఈఓ, సత్యనారాయణ రెడ్డి.**

నేరేడుచర్ల మార్చి, 4. నిజం చెపుతాం న్యూస్నేరేడుచర్ల లోని అంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సంస్కృతి సంప్రదాయ దినోత్సవంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి, దేశంలోని 29 రాష్ట్రాల ప్రజల సాంప్రదాయ కట్టు బొట్టు బాషా, స్వాతంత్ర సమరయోధులు, దైవత్వ, కులవృత్తుల వేషధారణలు ఆకట్టుకున్నాయి, స్వాతంత్ర సమరయోధులైన అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, కట్ట బ్రహ్మన్న, సుభాష్ చంద్రబోస్, శివాజీ, పురాణాలలోని రామాయణము, శ్రీకృష్ణుడు, గణపతి, కులవృత్తులకు చెందిన చాకలి గౌడ్ మంగలి మేదర కంసలి కుమ్మరి కమ్మరి ఎరుకల ముదిరాజ్ బ్రాహ్మణ ముస్లిం లతోపాటు భారతమాత తెలంగాణ తల్లి తదితరాలు కులమత బేధం లేకుండా భారతీయులంతా ఒకటేనని భిన్నత్వంలో ఏకత్వం అనే





నానుడికి అనుగుణంగా ప్రదర్శించిన వేషధారణలు ఆకట్టుకున్నాయి, ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అలక సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తహసిల్దార్ సురగి సైదులు, మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డిలు మాట్లాడుతూ మరిచిపోయిన సంస్కృతి సాంప్రదాయాన్ని కులవృత్తులను గుర్తు చేసే విధంగా విద్యార్థుల వేషధారణలు ఉన్నాయని, విద్యతో పాటు దేశ సంస్కృతిని సాంప్రదాయాన్ని పరిరక్షిస్తూ పాఠశాలలో బోధించడం అభినందనీయమన్నారు, జ్ఞానాన్ని పెంపొందించడం కోసం తల్లిదండ్రులు పిల్లలకు విద్య నేర్పించాలని కానీ ఒత్తిడితో విద్యనభ్యసించి మానసిక వేదనకు గురి చేయవద్దని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అలక సరిత, పాఠశాల సిబ్బంది నాగప్రసాద్, యాకూబ్, వీరాంజనేయులు, సతీష్, జానకి రాములు, జనార్ధన్, రవీందర్, ఉపేందర్, శ్రీనివాస్ రెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో డయాబెటిస్ సర్వీస్ కిట్టు పంపిణీ



నేరేడుచర్ల మార్చి 4 (, నిజం చెపుతాం న్యూస్): డిస్ట్రిక్ట్ జి ఎల్ టి కోఆర్డినేటర్ పిఎంజెఎఫ్ లయన్ సతీష్ కుమార్ కోడె గారు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి గారికి అందించినారు డయాబెటిస్ సర్వీస్ ప్రాజెక్టు కొరకు శాశ్వత పద్ధతిలో డయాబెటిస్ డయాగ్నోసిస్ సర్వీస్ సులభతరంగా చేయుట కొరకు డయాబెటిస్ టెస్టింగ్ సర్వీస్ సెట్లు టెస్టింగ్ మిషన్ ఒకటి పోల్లబుల్ టేబుల్ ఒకటి పోల్లబుల్ చైర్స్ రెండు నీడ కొరకు కెనోపి అనగా పెద్ద గొడుగు ఒకటి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జియాల్టీ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ కోడె క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ డయాబెటిస్ శిబిరాల నిర్వహించి డయాబెటిస్ రోగులను గుర్తించి మున్సిపాలిటీలో సేవలను అందించడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్స్ బట్టు మధు ,సత్యనారాయణ రెడ్డి క్లబ్ కార్యదర్శి సైదిరెడ్డి క్లబ్ సభ్యులు విశ్వనాథ్ జిల్లా క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు

# అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరూ

**- అరెస్ట్ అయిన అంగన్వాడి టీచర్లతో సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకుబ్**



గరిడేపల్లి మార్చి 4( నిజం చెపుతాం )అంగన్వాడి టీచర్ల సమస్యల పరిష్కారం కొరకు ప్రగతి భవన్ కు వెళుతున్నటువంటి అంగన్వాడి టీచర్ లను ముందస్తుగా అరెస్ట్ చేయడం సిగ్గుమాలిన చర్య అని సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్ అన్నారు. మంగళవారం రోజు ప్రజా భవన్ ముట్టడికి వెళ్తున్న అంగన్వాడీ టీచర్ల, ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన సందర్భంగా వారికి సంఘీభావం తెలిపి అనంతరం ఆయన మాట్లాడుతూ, అంగన్వాడీ టీచర్ల అక్రమ అరెస్టు లతో వారిని ఆపినంత మాత్రాన ఉద్యమాలు ఆగవని. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించే అంత వరకై తమ పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురం సరిత, పెండెం లక్ష్మి, మాతంగి వీరమ్మ, మంగమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు

# తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



తుంగతుర్తి మార్చి 4 నిజం చెపుతాం తుంగతుర్తి మార్కెట్ చేర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని మంగళవారం జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచిన తుంగతుర్తి మార్కెట్ వైస్ చేర్మెన్ చింతకుంట్ల వెంకన్న -జిల్లా కాంగ్రెస్ నాయకులు చిప్పలపెల్లి యాదగిరి యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు పసుల అశోక్, కలకొట్ల మల్లేష్, మంగళపెల్లి నాగరాజు, అందె పరశురామ్ తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# గోపాలపురం శ్రీ ఆంజనేయ స్వామికి అభిషేక కార్యక్రమం



హుజూర్ నగర్ మార్చి 4 నిజం చెపుతాం న్యూస్హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మంగళవారం సందర్భంగా దేవాలయానికి నల్గొండ జిల్లా సహాయ కమిషనర్ శ్రీ భాస్కర్ శర్మ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించినారు శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా స్వామివారికి మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన, స్వామివారికి పులిహోర దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రోడ్డు వేసి స్పీడ్ బేకర్లు సిగ్నల్ లైట్స్ వేయాలి

**- డాంబర్ రోడ్డు నల్లగా స్పీడ్ బ్రేకర్లు కూడా అదే కలర్ లో ఉండటంలో .**
**- టూ వీలర్ వాహన దారులు ప్రమాదానికి గురవుతున్నారు.**
**- స్పందించి కాంట్రాక్టర్ ను సిగ్నల్స్ వేయాల్సిందిగా కోరారు.**
**- బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి.**





నేరేడుచర్ల మార్చి 4 నిజం చెపుతాం న్యూస్: మంగళవారం నేరేడుచర్ల పట్టణ బిజెపి కార్యాలయంలో కొణతం నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల ఏర్పాటు చేసినటువంటి స్పీడ్ బ్రేకర్ల రంగు రోడ్డు రంగులో కలిసిపోవడంతో వాహన చోదకులకు, పాదాచారులకు ప్రమాదాలు తలెత్తుతున్నాయని, ఆ మార్గంలో ప్రయాణించే కొత్త వారికే కాకుండా పాతవారు సైతం స్పీడ్ బ్రేకర్స్ అసలు గుర్తించటానికి వీలు లేకపోవటంతో పలువురు వాహనంపై నుంచి కింద పడడం జరుగుతున్నదని, మరీ రాత్రి సమయంలో అయితే చాలా ప్రమాదకరమని తెలియజేస్తూ సంబంధిత అధికారులు వెంటనే స్పీడ్ బ్రేకర్లకి చీకట్లో సైతం గుర్తించదగ రంగులు వేసి ప్రజలను ప్రమాదాల నుంచి కాపాడాల్సిందిగా తెలియజేస్తున్నామన్నారుఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, ఉరిమళ్ళ రామమూర్తి, , స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, కోశాధికారి రాచకొండ శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు, మెట్టు శ్రీనివాసరెడ్డి, గంథం శావయ్య, బూత్ అధ్యక్షులు కాంపెల్లి నారాయణరెడ్డి, సమ్మెట నాగరాజు, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, వెన్నం సురేష్ తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల విద్య మధురానుభూతులను మిగులుస్తుంది

**- మల్లయ్య. ప్రిన్సిపాల్ ఘనంగా వీడ్కోలు సమావేశం..**




తుంగతుర్తి మార్చి 4 నిజం చెపుతాంజీవితంలో పాఠశాల విద్య మధురానుభూతులను మిగిలిస్తుందని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ పందిరి మల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని అందుకోసం లక్ష్యాలు సాధించే విధంగా శ్రమించాలని అన్నారు. తరగతి గదిలో బోధించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు పదవ తరగతి విద్యార్థులకు జీవితంలో తొలిమెట్టు పాఠశాల అని క్రమశిక్షణతో విద్యా విలువలను మెలకువలను ఉపాధ్యాయుల నుండి నేర్చుకొని ప్రతి ఒక్కరూ 10 జిపిఏ తో పాటు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. పాఠశాల విద్య విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరిలో నీతి నిజాయితీ క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి ఆశయాలను సాధించే దిశగా ప్రయత్నం చేయాలన్నారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎండి నజీర్. కె వెంకట గోపాల్. ఉపాధ్యాయులు జి లింగమూర్తి .సురేష్ .అనిత. రాధా .స్వప్న ఉమా. మున్ని తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కళ్ల పరీక్ష క్యాంపు ఘనంగా నిర్వహించారు



హుజూర్ నగర్ మార్చి4 నిజం చెపుతాం న్యూస్ నీటి పారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి పద్మమ్మ ఆశీస్సులతో హుజూర్ నగర్ పట్టణ మాజీ కౌన్సిలర్ గాయత్రి భాస్కర్ సహకారంతో స్మార్ట్ మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వారి ద్వారా మన హుజూర్ నగర్ పట్టణ టౌన్ హాల్ నందు కళ్ళ పరీక్ష క్యాంప్ నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి ఇంకా అవసరమైన వారికి అదనంగా ఖమ్మం హాస్పిటల్ నందు వారికి ఉచితంగా కంటిపరీక్షలు మరియు ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుమాజీ కౌన్సిలర్స్ అమరబోయిన సతీష్, ఓరుగంటి నాగేశ్వర్ రావు, కొమ్ము శ్రీను, జక్కుల శంభయ్య, గాయత్రి భాస్కర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు కోల్లపూడి యోహాన్ డాక్టర్ సింధు విక్రమ్ సింగ్ పాషఉత్తమ్ సోషల్ మీడియా అనీఫ్ తదితరులు పాల్గొన్నారు

# బూరుగడ్డ దేవాలయంలో పంచామృత అభిషేక కార్యక్రమం



హుజూర్ నగర్ మార్చి 4 నిజం చెపుతాం న్యూస్ బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామివారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజగంధ సింధూరము, పానకం వడపప్పుపండ్లు నారికేళముపులిహోర వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా ఈ కార్యక్రమానికి సహకరించినవారుచొంటి పద్మశ్రీ. మల్లు శేఖర్ రెడ్డి దంపతులు. నామిరెడ్డి రమేష్ రేడ్డి దంపతులు. కంభం నాగిరెడ్డి దంపతులు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురువయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులుమరియు యరగాని గోపాలంతురక మట్టయ్య. రాంబాబు చారి ముడుంబై లక్ష్మి ఎలమంచమ్మ. అరుణమ్మ ఆలయ సిబ్బందిఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# గ్రామల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం..





**- కూచులపూర్ గ్రామం లోని సాయిబాబా ఆలయ 29 వా వార్షికోత్సవము లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్**

తలమడుగు మార్చి 04 ( నిజం చెబుతాం ) : తలమడుగు మండలము కుచులపూర్ గ్రామంలోని శ్రీ సాయి బాబా ఆలయ 29వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు గ్రామస్తులు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ తలమడుగు మాజీ జెడ్పీటీసీలు గొక గణేష్ రెడ్డి బాబన్న మాజీ ఎంపీపీ కళ్యాణం రాజేశ్వర్ హాజరయ్యారు ఈ సంద్భంగా అలయ కమిటి సభ్యులు ఆడే గజేందర్ గారిని ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు ఆడే గజేందర్ మాట్లాడుతూ గ్రామలా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని అలాగే అలయల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తుందని తెలిపారు కుచులపూర్ గ్రామన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామని గడచినా సంవత్సర కాలం లోనే కుచులపూర్ లో గ్రామాలలో 26 లక్షలతో సీసీరోడ్ డ్రైన్ నిర్మాణం మరియు అంగన్వాడీ భావన నిర్మాణం కొరకు 5 లక్షలతో నిధులు మంజూరు చేశాం అని అదే విధంగా కుచులపూర్ ఎంపీటీసీ పరిధిలోని గ్రామాలలో పూలజీ బాబా ఆలయానికి 3 లక్షలతో షేడ్ నిర్మాణం లాల్ గూడా లో 5 లక్షలతో షేడ్ నిర్మాణం లక్ష్మి పూర్ లో 5 లక్షలతో షేడ్ నిర్మాణం పూర్తి చేశామని భక్తులకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం మిగిలిన పనులను దశల వారీగా అభివృద్ధి చేసుకుంటూ వెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న యాదవ్ పోతారెడ్డి అయాల కమిటీ సభ్యులు, భక్తులు, నాయకులు పాల్గొన్నారు

# ఎండలోచ్చే... కుండలోచ్చే...




నిర్మల్ డివిజన్ ప్రతినిధి 4,(నిజం చెపుతాం)మారుతున్న కాలానికి, వాతావరణానికి అనుగుణంగా మానవులు ఇంట్లోని వస్తువులను కూడా మార్చాల్సి వస్తుంది. వ్యాపారస్తులు కాలానికి అనుగుణంగా వస్తువులను కూడా విక్రయించడం జరుగుతుంది. ఇప్పుడు తాగు నీటి కోసం మట్టి కుండలు అవసరం అవుతాయి. ఇంట్లో పాతవి ఉన్న కొత్తవి ఉన్న జనాలు ప్రతిఏటా చల్లగా ఉంటాయని మార్చుతూ ఉంటారు. జనాల అవసరాల మేరకు వ్యాపారస్తులు అనేక రకాల మట్టి పాత్రలు తీసుకువస్తారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో వివేకానంద విగ్రహం వద్ద ఈ విధంగా మట్టి పాత్రలు కనిపించాయి. రాజస్థాన్ నుండి వచ్చిన వ్యాపారస్తులు ఇక్కడ రకరకాల మట్టి పాత్రలు, కుండలు విక్రయిస్తున్నారు. ఈ పాత్రలో దాదాపు రెండు లీటర్ల నుండి 20 లీటర్ల వరకు నేటి సామర్థ్యం ఉన్న పాత్రలు ఇక్కడ విక్రయిస్తున్నారు. వీటి ధర 150 నుండి మొదలై 500 వరకు పలుకుతున్నాయి.

## తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం - 2025 నూతన డైరీ ఆవిష్కరణ



నిర్మల్ జిల్లా, బ్యూరో న్యూస్, మార్చి 04(నిజం చెపుతాం ) నిర్మల్ జిల్లా, భైంసా గోపాల్ రావ్ పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల సంఘం 2025 నూతన డైరీను కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల బుచ్చయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు డాక్టర్ భీమ్ రావ్ ఝూడే, కార్యదర్శి డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ పీజీ రెడ్డి మరియు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల బుచ్చయ్య మాట్లాడుతూ, అధ్యాపకుల సమగ్ర అభివృద్ధి కోసం ఈ డైరీ ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యా రంగంలో ఇంకా మెరుగైన సేవలను అందించడానికి ఇది దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. అధ్యాపకుల సంఘం ఈ నూతన డైరీ ద్వారా తమ కార్యాచరణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించనుందని సంఘ అధ్యక్షులు డాక్టర్ భీమ్ రావ్ ఝూడే తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన కళాశాల అధ్యాపక బృందానికి, సంఘ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

## వైభవం గా వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు

**- కన్నుల పండగ గా భారంపూర్ గుట్ట పై వెలసిన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కిక్కిరిసిన భక్తులు ఎటు చూసిన ఎటు విన్న ఆ గోవిందుని నామ స్మరనే**



తలమడుగు మార్చి 04 ( నిజం చెబుతాం) : తలమడుగు మండలం భారంపూర్ గుట్ట పైన వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవం గా నిర్వహించారు గత మూడు రోజుల నుండి ప్రత్యేక పూజది కార్యక్రమలతో శ్రీనివాసుని కళ్యాణం పుష్పలంకరణ సేవ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి బుధవారం రోజున బ్రహ్మోత్సవాలు ముగిసాయి శ్రీనివాసుని దర్శనం కోసం నాయకులు వ్యాపారవేత్తలతో పాటు ఆదిలాబాద్ జిల్లా నాలు మూలల నుండి భక్తులు బుధవారం ఉదయం నుండి భక్తులు శ్రీనివాసుని దర్శనం కోసం తాకిడి మొదలయింది ఇసుకస్తే రాలనంత జనం భక్తులతో గుట్ట పరిసర ప్రాంతాలు నిండి పోయాయి ఎటు చూసిన ఎటు విన్న ఆ గోవిందుని నామ స్మరనే. గోవిందా గోవిందా అని ఆ కలియుగ దైవాన్ని దర్శించుకున్నారు చూసిన వారికీ చుసినంత వేడిన వారికీ వేడుకున్నంత సకల సిరి సంపదలు ఆయురారోగ్యాల ప్రసాదించే ఆ గోవిందుని తలుస్తూ భక్తులు పరవాశ్యం లో మునిగారు తాము మొక్కిన మొక్కులకు మొక్కులు చెల్లించారు భక్తులు సాయంత్రం రాథోత్సవము జరిపారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు ఆలయ కమిటీ సభ్యులు

## బ్రిడ్జి పనుల్లో నిర్లక్ష్యం -ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



శేరిలింగంపల్లి, మార్చ్ 04 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి నిత్యం ప్రజలతో కలిసి పనిచేస్తున్నారు. ఈ క్రమంలో 10వ రోజు ప్రజా సమస్యల పర్యటనలో భాగంగా లింగంపల్లి అండర్ పాస్ బ్రిడ్జిని పరిశీలించారు. లింగంపల్లి అండర్ పాస్ బ్రిడ్జి పనులు నిదానంగా సాగుతుండటంతో ప్రజలు, వాహనదారులు రోజూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనుల్లో నాణ్యత లేకపోవడం, మురుగు నీరు నిల్వ ఉండటం, వ్యర్థ పదార్థాలు తొలగించకపోవడం వల్ల రోడ్లు అపరిశుభ్రంగా మారాయి. రోజూ భారీగా ట్రాఫిక్ జామ్ అవ్వడం, ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. జనసేన పార్టీ డిమాండ్లు, లింగంపల్లి అండర్ పాస్ బ్రిడ్జి పనులను తక్షణమే పూర్తి చేయాలి. ట్రాఫిక్ నియంత్రణ కోసం తగిన చర్యలు తీసుకుని, సిబ్బందిని ఏర్పాటు చేయాలి. వ్యర్థ పదార్థాలను తొలగించి, రహదారులను శుభ్రంగా ఉంచాలి. రోడ్లు సరిగా లేకపోతే 40 అంతస్తుల హైరైజ్ టవర్లకు అనుమతులు ఎలా ఇచ్చారు. శేరిలింగంపల్లి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు జనసేన పార్టీ నిరంతరం పోరాడుతుంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని డాక్టర్ మాధవరెడ్డి గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జనసేన నాయకులు ఉలిసి శ్రీనివాసరావు,రాహుల్ రామాంజనేయులు,సాయి వెంకట్రావు,అడ్డాల భూలోకరావు, సురేష్ మరియు జన సైనికులు పాల్గొనడం జరిగింది.

## నర్సాపూర్ (జి) మండల కేంద్రంలో బిజెపి సంబరాలు



నిర్మల్ జిల్లా, బ్యూరో న్యూస్ మార్చి 04(నిజం చెపుతాం ) ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి నాయకత్వం లో బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్య ని అత్యధిక మెజారిటీ తో తమ మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించిన ఉపాధ్యాయులందరికి పాదాభివందనాలు అని, ఉపాధ్యాయుల సమస్యల కోసం ఎల్లప్పుడు బిజెపి మద్దత్తుగా పోరాడుతుందని, గతంలో వారి సమస్యల కొరకు బండి సంజయ్ గారు జైలుకు వెళ్లడం జరిగింది అని నర్సాపూర్ మండల అధ్యక్షులు బర్కుంట నరేందర్ అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు మిట్టపల్లి రాజేందర్, సవీన్, దత్తురాం, లక్ష్మణ్, సుధాకర్, రాము, పల్లపు రాజు, సుదర్శన్ రెడ్డి, గంగాధర్, రవీందర్, రాకేష్ లు పాల్గొన్నారు...

## ఇంటర్ పరీక్షలకు సన్నద్ధం కావాలి..

**- నేటి నుంచి ఇంటర్ పరీక్షలు**
**- ఎంపీడీవో రాధా రాథోడ్**



నిర్మల్ డివిజన్ ప్రతినిధి 4,(నిజం చెపుతాం)లక్ష్మణ్ చాంద మండల కేంద్రంలోని మంగళవారం కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎంపీడీవో రాధా రాథోడ్ సందర్శించారు. నేటి నుండి ఇంటర్ పరీక్షలు జరుగుతున్న సందర్భంలో ఎంపీడీవో రాధా రాథోడ్ విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, పరీక్ష రాసే సమయంలో సమయాన్ని వృధా చేయకుండా వచ్చిన వాటిని మొదట రాసి, మిగతా విషయాల గురించి ఆలోచించి పరీక్షలు రాసి విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తర్నులై ఉన్నత స్థాయికి చేరి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. అనంతరం వంటగదిలో వంటలను పరిశీలించి మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి నవిత, మరియు పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## ధన్యవాదాలు ఎమ్మెల్యే శంకర్ గారు..

**- తెలంగాణ రత్న అవార్డు గ్రహీత భారత విద్యా రత్న అవార్డు గ్రహీత కవి రచయిత రవిప్రకాష్**



షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 4జానంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పాఠశాల అభివృద్ధి కోసం 43 లక్షల రూపాయలు కేటాయించిన గౌరవ శాసన సభ్యులు శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ పేద విద్యార్థుల కోసం స్థాపించినటువంటి ఈ పాఠశాల అంచలంచెలుగా ఎదుగుతూ ఎంతోమందిని ఉన్నత విద్యావంతులుగా తయారుచేసిన ఈ పాఠశాల శిథిలావస్థకు చేరుకున్న సమయంలో ఆ విషయాన్ని గ్రహించి ఈ పట్టణంలో జరుగుతున్నటువంటి పేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో నిధులు కేటాయించిన ఎమ్మెల్యే గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ ఈరోజు చాలా గొప్పదినం గా భావించాలి మనందరం ఈ పాఠశాలలో జరుగుతున్నటువంటి అక్షర సేద్యం దినదినం అభివృద్ధి చెందుతూ మహావృక్షంగా మారాలని మనమందరం కోరుకుందాం..

## చికెన్ పై అపోహలు నమ్మొద్దు - గుండె గణేష్ ముదిరాజ్.



శేరిలింగంపల్లి, మార్చ్ 04 ( నిజం చెపుతాం ) : - గత కొన్నాళ్ళు గా చికెన్ తింటే బర్డ్ ఫ్లూ వ్యాధి వస్తుందనే ఊహగానాలు వచ్చిన నేపథ్యంలో ప్రజలు చికెన్ తినడం మానేశారని, కానీ వైద్యులు మాత్రం చికెన్ తినమనే చెప్తున్నారు కాబట్టి అపోహలు వీడాలని బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ తెలిపారు. వెంకబ్ చికెన్ సౌజన్యం తో మియాపూర్ డివిజన్ పరిధిలోనీ హెచ్ ఎం టి స్వర్ణ పూరి కాలనీ మెయిన్ రోడ్డు పై ఉన్న ఎలందర్ బాయిలర్స్ వారి స్నేహ చికెన్ సెంటర్ నిర్వాహకులు వేముల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో 200 కిలోల ఫ్రీ చికెన్ ఫ్రై, 2 వేల గుడ్లు ఉచితంగా పంపిణి కార్యక్రమాన్ని బిజెపి డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ తో కల్సి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రజలు చికెన్ పై అపోహలు వీడాలని, చికెన్, గుడ్లు బాగా ఉడికించి తినవచ్చని వైద్యులు తెలిపారని అయన అన్నారు. ఎక్కడో ఒకచోట వచ్చిన అనుమానం వార్తను చెడు ప్రచారం చేయడం వల్ల వ్యాపారులు తీవ్రంగా నష్ట పోయారని తెలిపారు. ఇప్పుడు ప్రజలు యదేచ్ఛగా చికెన్, గుడ్లు తినవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో రాము, శివ, నరేష్, శ్రీనివాస్, పాపన్న, తదితరులు పాల్గొన్నారు.

## కే.జి.బి.ని ఆకస్మిక తనిఖీ చేసిన యం.పి.డి.ఓ



నిర్మల్ జిల్లా,స్టాఫ్ రిపోర్టర్, మార్చి4(నిజం చెపుతాం) లక్ష్మణచందా మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం యం.పి.డి.ఓ రాధ రాథోడ్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో యం.పి.డి.ఓ తో పాటు ప్రత్యేక అధికారి నవిత, భోజన శాల సిబ్బంది ఉన్నారు.

## ఎన్నిక ఏదైనా గెలుపు బిజెపిదే..

**- అన్ని రంగాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో గుండు సున్నానే**

షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 4 తెలంగాణలో ఎన్నిక ఏదైనా గెలుపు బిజెపిదే అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయ దుందుబీ మ్రోగించిన మల్క కొమురయ్య గారు విజయం సాధించిన సందర్భంగా షాద్ నగర్ ముఖ్యకూడలిలో బిజెపి పట్టణ అధ్యక్షులు హరిభూషణ్ పటేల్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు, అందె బాబయ్య గారు పాల్గొనడం జరిగింది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాదాన్యత ఓట్లతోనే విజయం సాధించిన మల్క కొమురయ్య గారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేరిస్తే ప్రజలు ఆదరిస్తారు కానీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు కాబట్టి ఫలితాలు ఇలానే ఉంటాయని అన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి గారు కూడ భారీ మెజారిటీ తో గెలువబోతున్నారని అన్నారు. అందె బాబయ్య మాట్లాడుతూ, వచ్చే స్థానిక ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ కు ఇలానే బుద్ధి చెబుతారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరం కలిసి కట్టుగా పని చేసి బిజెపి అభ్యర్తులను గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు, కొత్తూరు మండలాల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు



ఇస్నాతి శ్రీనివాస్, చెట్ల వెంకటేష్, మల్చలం మురళి, సుధాకర్ అప్ప, బాల్ రెడ్డి, నర్సింలు, కుడుముల బాలరాజ్, రంగన్న గౌడ్, రాము, గట్టాజీ విజయ్, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీను మృతి బాధాకరం..



**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..**

కడ్తాల్ మార్చి 04 (నిజం చెపుతాం):కడ్తాల్ మండలంలోని కర్కల్ పహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీను అకస్మాత్తుగా మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శ్రీను మృతదేహానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆయన పిల్లల చదువుకు అయ్యే ఖర్చులను తన వ్యక్తిగతంగా భరిస్తానని శ్రీను కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 10 నుంచి సరోజినీ దేవి కంటి ఆసుపత్రిలో గ్లూకోమో వారోత్సవాలు

**- గ్లూకోమో వ్యాధి శాశ్వతంగా నిశ్శబ్దంగా కంటి చూపు దూరం చేస్తుంది...**
**- 40 వయసు దాటితే గ్లూకోమా పరీక్షలు తథ్యం: ప్రొఫెసర్ పి. వెంకటరత్నం...**

గండిపేట్, మార్చి 4 (నిజం చెపుతాం) : 40 సంవత్సరాలు దాటితే ప్రతి ఒక్కరూ గ్లూకోమో పరీక్షలు చేయించుకోవాలని సరోజినీ దేవి కంటి ఆసుపత్రి ప్రొఫెసర్ ఆప్తమాలాజి కంటి వైద్య నిపుణులు పి. వెంకటరత్నం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెహిదీపట్నం సరోజినీ దేవి కంటి ఆసుపత్రిలో గత 15 సంవత్సరాలుగా గ్లూకోమో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు, అయితే ఈనెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు గ్లూకోమో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్లూకోమో వ్యాధి నిశ్శబ్దంగా, శాశ్వతంగా కంటి చూపును పోగొడుతుందని తెలిపారు. గ్లూకోమో వ్యాధి వచ్చిన వారికి చికిత్స చేసి వ్యాధి వ్యాపింప చేయకుండా చికిత్సలు చేయవచ్చని తెలిపారు. ఈ వ్యాధితో శాశ్వతంగా కంటి చూపు పోయే ప్రమాదం ఉందని, అందుకోసం ముందస్తుగానే పరీక్షలు నిర్వహించుకొని చికిత్సలు చేయించుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.



# నాచారంలో నిర్మిస్తున్న వంతెన పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 4 ( నిజం చెబుతాం )నాచారం బాబా నగర్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న నాచారం పెద్ద నాలాపై 94 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ అధికారులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు నాలాకి అడ్డుగా ఉన్న మంచినీటి పైపు తొలగించాల్సిందిగా జలమండలి వారికి తెలియచేసిన కూడా రావడం లేదని చెప్పడంతో అప్పటికప్పుడు జలమండలి జియంతో మాట్లాడి తక్షణమే అడ్డుగా ఉన్న మంచినీటి పైపులైన్ తొలగించాలని ఎమ్మెల్యే సూచించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వంతెన నిర్మాణం నాణ్యతతో నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ నాగేందర్ డి ఈ బాలకృష్ణ ఏ ఈ కీర్తి వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ జలమండలి మేనేజర్ సిరాజ్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హెచ్ బీ కాలనీ లో ఎమ్మెల్యే బండారి, జెసి హేమంత్ కేశవ్ పాటిల్ పర్యటన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చు 4 ( నిజం చెబుతాం ) మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ పర్యటన. ఈ సందర్భంగా మీర్పేట్ హెచ్.పీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ వెనకాల పెండింగ్ లో ఉన్న బాక్స్ డ్రైన్ వర్క్ ను వారి దృష్టికి తీసుకురాగా ఆ ప్రాంతాన్ని సందర్శించి సానుకూలంగా స్పందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ యొక్క బాక్స్ డ్రెయిన్ వర్క్ ను రానున్న వర్షాకాలంలోపు పూర్తి చేసినట్లయితే కాలనీవాసులకు ఇబ్బందులకు గురికాకుండా ఉంటుందని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి వివరాలు తెలుసుకున్న జోన్ కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే కార్యచరణ చేపడుతామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్, ఈఈ నాగేందర్, డీఈ బాలకృష్ణ, ఏఈ లింగారవు మరియు స్థానిక నాయకులు చారి, బాలయ్య గౌడ్, పూస రమేష్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్

**- ప్రశాంతంగా పరీక్షలు వ్రాయండి.**
**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్4( నిజం చెబుతాం)ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఇంటర్ విద్యార్థులు ఎటువంటి ఆలోచనలను మనసులోకి రానివ్వకుండా, ఒత్తిడిలకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని కోరుతూ ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు ఓ ప్రకటనలో బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు..ఈ సందర్భంగా మీరు ఇన్నాళ్లు పడిన కష్టానికి తగిన విజయం మీకు అందాలని కోరుకుంటున్నాను..మీ భవిష్యత్ కు కీలకమైన మలుపు ఇది..పరీక్ష హాల్ కు సకాలంలో చేరుకోండి.. ప్రశాంతంగా పరీక్షలు వ్రాయండి.మీ లక్ష్యం దరికి తప్పక చేరుస్తుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు తెలిపారు.

# ఏపీలో నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

**- అయితే ఈ ఏడాది సెప్టెంబరు లోపు రిక్రూట్ మెంట్లకే ఈ వెసులుబాటు అమలు-**
**నాన్ యూనిఫాం ఉద్యోగాలకు వయో పరిమితి 34 ఏళ్ల నుంచి 42 ఏళ్లకు పెంపు**
**- యూనిఫాం ఉద్యోగాలకు వయో పరిమితి రెండేళ్లు పెంపు**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఏపీ ప్రభుత్వం నిరుద్యోగులకు తియ్యని కబురు చెప్పింది. వివిధ ఉద్యోగ అవకాశాలకు నిరుద్యోగులకు వయో పరిమితి పెంచుతున్నట్టు వెల్లడించాయి. నాన్ యూనిఫాం ఉద్యోగాలకు వయోపరిమితి 34 నుంచి 42 ఏళ్లకు పెంచారు. యూనిఫాం ఉద్యోగాలకు ప్రస్తుతం ఉన్న వయో పరిమితిని రెండేళ్లు పెంచారు. అయితే, ఈ ఏడాది సెప్టెంబరు లోపు జరిగే రిక్రూట్ మెంట్లకు మాత్రమే ఈ వెసులుబాటు అమల్లో ఉంటుందని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.

# విద్యాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అవ్వాలి

**- పట్లోల సంజీవరెడ్డి శాసనసభ్యులు సతీమణి పట్లోళ్ల అనుపమ రెడ్డి**




సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి తక్కారెడ్డి మార్చ్ 04(నిజం చెపుతాం )విద్యతోనే ప్రతి వ్యక్తి నిర్మాణం జరుగుతుందని ఆ విద్యను అందించే విద్యాలయాల కోసం విద్యార్థుల విద్యా సామాగ్రి మరియు మౌలిక వసతులకోసం సమాజంలోని దాతలు అందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోల సంజీవరెడ్డి సతీమణి శ్రీమతి పట్లోళ్ల అనుపమ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు తనవంతుగా జడ్ పి ఇచ్చె ఏస్ పాఠశాల నారాయణ ఖేడ్ లోని విద్యార్థులకు ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ డిక్షనరీలు మరియు అట్లాస్ బుక్స్ ను అదేవిదంగా నారాయణ ఖేడ్ పాఠశాలలోని విద్యార్థులకు అట్లాస్ బుక్స్ ను అందజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి విద్యా వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు . పాఠశాలలో మౌలిక వసతులతో పాటు ఆయా ప్రభుత్వ పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సహకారంతో కంప్యూటర్ విద్యను అందజేస్తున్నారన్నారు . ఉత్తమ సమాజ నిర్మాణం కోసం ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని అదేవిధంగా విద్యార్థుల ఉన్నతి కోసం దాతలు మరింత సహకరించాలన్నారు. తనవంతుగా విద్యార్థులకు ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ డిక్షనరీలుమరియు అట్లాస్ బుక్స్ ను అందించడం ఆనందంగా ఉందన్నారు. రాబోవు రోజులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేస్తానన్నారు . ఈ కార్యక్రమంలో పి జీ ఎచ్ ఎం లు మన్మధ కిషోర్, యాదవ రెడ్డి లైన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకట్రావు సభ్యులు చంద్రశేఖర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# మహిళలను గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారు

**- సీపీ సుధీర్ బాబు ఐపీఎస్**






మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 4 ( నిజం చెబుతాం )అన్ని రంగాలలోనూ పురుషులతో సమానంగా మహిళలు పోటీపడుతున్నారుఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ కమిషనరేట్ మరియు రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నాగోల్ లోని పిబిఆర్ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల రాచకొండ పోలీసు మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమీషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. తమ జీవితంలో ఎన్నోరకాల వివక్షలను ఎదుర్కొంటూ, వారి ప్రతిభను ప్రదర్శించడంలో ఎదురైన అవరోధాలను అధిగమిస్తూ అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు. మన దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు మెరుగ్గా రాణిస్తున్నారని, లాయర్లుగా, పోలీసు అధికారులుగా, ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా, విద్యావేత్తలుగా, మరెన్నో ఇతర రంగాల్లో పని చేస్తూ తమ విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి అందిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం మన భారత ఉపఖండంలో ఉన్న గొప్ప విషయం అని, మన దేశంలోనే కాక పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్ మరియు పాకిస్తాన్ లో కూడా స్త్రీలు అధ్యక్ష, ప్రధాని పదవులు నిర్వహించే స్థాయికి చేరుకున్నారని గుర్తు చేశారు. మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, రాచకొండ పోలీసు కమిషనరేట్ లో పలు విభాగాల్లో వందల మంది మహిళలు సమర్థవంతంగా పని చేయడం పట్ల కమీషనర్ హర్షం వ్యక్తం చేశారు. రిసెప్షన్ వంటి క్లరికల్ బాధ్యతలు మాత్రమే కాక ఎస్ఓటీ, ట్రాఫిక్, క్రైమ్ వంటి విభాగాల్లో కూడా క్లిష్టమైన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవలను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. రాచకొండ కమిషనరేట్ మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజీగిరి పద్మజ ఐపీఎస్, డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపిఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి రోడ్ సేఫ్టీ మనోహర్, డిసిపి ట్రాఫిక్ 1 మల్లారెడ్డి, డిసిపి ట్రాఫిక్ 2 శ్రీనివాసులు, డీసీపీ వుమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రిలతో పాటు పలువురు రాచకొండ కమిషనరేట్ మహిళా పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల గ్రౌండింగ్ స్థలాలని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్





జగిత్యాల, ఫిబ్రవరి 4 (నిజం చెపుతాం) ప్రభుత్వం నిర్దేశించిన ఇండ్ల నమూనా ప్రకారం లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలని అన్నారు. మంగళవారం రోజున ఇబ్రహీంపట్నం మండలం ఎర్రపూర్ గ్రామం , ఎర్రపూర్ తండా, మరియు కథలాపూర్ మండల పోసానిపేట్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల యొక్క స్థలాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన నమూనా ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం ప్రక్రియ ను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన వారికి మొదటి దశలో బేస్మెంట్ లేవల్ లో 1 లక్ష రూపాయలు గోడల నిర్మాణం దశలో 1 లక్ష రూపాయలు, స్లాబ్ దశలో 2 లక్షల రూపాయలు, మిగతావి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుని కలర్ వేసిన తరువాత 1 లక్ష రూపాయలు ప్రభుత్వం నుండి కేటాయించబడుతుందని అన్నారు.గృహ నిర్మాణ మేస్త్రీలు కార్మికులు సకాలంలో ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు సహకారం అందించాలని తెలిపారు.గృహ నిర్మాణ ఇందిరమ్మ యాప్ లో పొందుపరిచే విషయంలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ వెంట డిపిఓ మధన్ మోహన్, డి ఈ హౌసింగ్ ప్రసాద్, ఎమ్మార్వో , ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం నీ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల, ఫిబ్రవరి 4 (నిజం చెపుతాం)మంగళవారం రోజున మెట్ పెల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం ని తనిఖీ చేసి పలు రిజిస్టర్ లను పరిశీలించారు.ఈ పాస్ ద్వార మాత్రమే రైతులకు అమ్మకాలు జరపాలని సూచించారు.ఒక రైతుకు ఎన్ని యూరియా బస్తాలు ఇస్తున్నారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రవేట్ ఫర్టిలైజర్స్ ద్వారా ఎలా అమ్మకాలు జరుపుతున్నారు అని వివరాలు తెలుసుకున్నారు.యూరియా బస్తాలు ఎమ్మార్పీ ధరలకు మాత్రమే అమ్మకాలు జరపాలని అధికారులకు తెలిపారు.స్టాక్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకొవాలని. పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు చేయాలని సూచించారు.పట్ట పాస్ బుక్ ద్వారా ఎకరాల చొప్పున యూరియా అమ్మకాలు చేపట్టాలని అన్నారు.కలెక్టర్ వెంట, డీఎస్ఒ, డిపిఓ మధన్ మోహన్,ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఎల్ ఆర్ ఎస్ పై 25% రాయితీని సద్వినియోగం చేసుకోండి

**- మునిసిపల్ కమిషనర్ భోగేశ్వర్లు.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 ( నిజం న్యూస్)20 20 సంవత్సరంలో ఎల్ఆర్ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్లాట్ యజమానులు మార్చి 31 లోగా పూర్తి ఫీజు చెల్లించి 25 శాతం రాయితీ పొందాలని పురపాలక సంఘం కమిషనర్ భోగేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ తెలిపారు. సోమవారం పురపాలక సంఘ కార్యాలయంలో వారు పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నారాయణపేట పురపాలక సంఘంలో 6973 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చాయని అందులో 572 దరఖాస్తులు అప్రోల్ అయినవని,07 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయని, 5364 దరఖాస్తులు షార్ట్ ఫాల్ పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ప్లాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న సమయంలో ఉన్న మార్కెట్ విలువ ప్రకారం ఫీజు ఉంటుందని వారు తెలిపారు. ఇండస్ట్రియల్ పరిధిలో ఉన్న ప్లాట్ లకు కన్వర్షన్ రుసుము వసూలు చేసి అనుమతులు ఇస్తున్నామని తెలిపారు. కావున ప్రభుత్వం కల్పించిన ఇట్టి మంచి అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

